యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★

RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

ఎడిటర్ : వై.కనకరాజు

PUBLISHED FROM
VISAKHAPATNAM

CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY | REGD. NEWS PAPER

Website
christavanaadu.weebly.com

₹ : 5

సంపుటి : 12 సంచిక : 2 2017 సెప్టెంబర్ 1-15 పేజీలు : 8

christavanaadu@gmail.com christavanadu@gmail.com christavanaadu1@yahoo.co.in facebook: christavanaadu

Br Y Kanaka Raju : 7981542666 / 9346960601 Br Y L Ravi Raju : 9985656511 Br Y Dhana Raju : 9866113513






మాస్టర్ క్రిస్‌రాజ్ పాల్ కు
పుట్టినరోజు
శుభాకాంక్షలు
( 19-09-2017)
'క్రైస్తవనాడు' పేపరు ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు మంగమ్మ దంపతుల మనుమడు, బ్రదర్ వై.లీలా రవిరాజు దుర్గా హర్షితల కుమారుని పుట్టినరోజు సందర్భాన శుభాకాంక్షలు.. బాబుకి దీవెనలు.

– పాస్టర్లు, క్రైస్తవనాయకులు, స్నేహితులు మరియు బంధువులు
ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు


సత్యవాక్య పోరాటంలో...

దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము. **12** వ, సంవత్సరం.



## సర్వోన్నతుడు

సర్వోన్నతుడగు దేవుడు మానవుల రాజ్యముపైన అధికారియైయున్నాడనియు, తానెవ నికి దానినను గ్రహింప నిశ్చయించునో వానికి అనుగ్ర హించుననియు నీవు తెలిసికొనువరకు... ★

ప్రపంచవ్యాప్తంగా ఆ యా సమయాలను బట్టి పరిపాలకులను ఎన్నుకొనుటకు ఎన్నికలు నిర్వహించు ప్రక్రియ మనకు తెలిసిందే! 2లో




జోతిష్యం మూఢనమ్మకం

- టివి 9



వేశ్యను క్షమించాడు యేసు.
వేషధారణను మాత్రం క్షమించడు.

-బ్రదర్ పి.జోషి
హైద్రాబాద్



రోగిని ప్రేమించలేని డాక్టరు కూడా రోగితో సమానం.

- చిరంజీవి
శంకర్ దాదా ఎం.బి.బి.ఎస్ సినిమాలో



డా.రంజిత్ ఓఫీర్

**హైందవ క్రైస్తవం** పుస్తకంపై...

**హిందూ ధర్మాచార్య ప్రతిష్ఠాన్** వారితో

**డిబేట్!** సెప్టెంబర్ 20న?!
లైవ్‌లో?!

*వేదిక :*
*భారత్ టుడే టివి చానల్?*




హి.ధ.ప్ర. అధికార ప్రతినిధి పాతూరి రాధా కృష్ణరావు




**ప్రొఫెసర్ పి.శామ్ కుమార్** 9 666 444 222
డైరెక్టర్ ఎ.పి.బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటి,
గాజువాక, విశాఖపట్నం, ఎ.పి.
స్వచ్ఛమైన వాక్యం వినాలని ఉందా.. అయితే ప్రతిరోజు శుభవార్త టి.వి.లో
నిరీక్షణ టి.వి.లో ప్రతిరోజు మధ్యాహ్నం 1:30 ని॥ లకు
**వాక్యాన్వేషణ**
కార్యక్రమాన్ని చూడండి!


## చంద్రబాబు వరాలు హుళక్కేనా?!



❑ సమాధుల దొడ్డికి స్థలమేది? ❑ ఇచ్చిన స్థలం వివాదాల్లో!.. ఇప్పుడదీలేదు! ❑ కొత్తగా సర్వే నెంబర్లిస్తే మరోచోట ఇస్తామన్న ప్రభుత్వం?!.. నెంబర్లిచ్చినా ఇప్పటికీ స్పందించని వైనం! ❑ ఇంకెన్నాళ్లీ దోబూచులాట? ❑ ఆమరణ నిరాహార దీక్షకై క్రైస్తవుల సిద్ధపాటు.. అనుమతివ్వని పోలీస్ యంత్రాంగం! ❑ 2014 లోనే సియం చంద్రబాబు ఇచ్చిన వరాలు ఇప్పటికైనా నెరవేర్చాలని కోరుతున్నారు. లేకుంటే రిలే నిరాహార దీక్షలకు దిగుతామంటున్న క్రైస్తవ నాయకులు, పాస్టర్లు మరియు విశ్వాసులు ❑ 2019 ఎలక్షన్లు దగ్గరకొస్తున్నాయి. ముందస్తు ఎన్నికలకు ప్రభుత్వం వెళ్లినా ఆశ్చర్యపడాల్సిందేం లేదన్నది విశ్లేషకుల భావన ❑ ఈ లోపే విశాఖ కార్పోరేషన్‌కు ఎన్నకలూ జరగొచ్చు కాబట్టి మన ఐక్యత ప్రభుత్వానికి కనిపించేట్లు చేద్దామంటున్నారు ❑ అప్పుడైనా ప్రభుత్వం సానుకూలంతో ఇచ్చిన వరాలు నెరవేరుస్తుందన్న నమ్మకం మాకిప్పటికీ సడలలేదు అంటున్నారు ❑ రాష్ట్రాన్ని శరవేగంగా ముందుకు తీసుకెళ్తున్న సియం చంద్రబాబు.. మన చిన్నపాటి కోరికలను అదే వేగంతో పరిష్కరించగలరని నమ్ముతున్నారు విశాఖ క్రైస్తవులు ❑ ఎవెలా ఉన్నా.. చనిపోయిన వారిని కప్పెట్టుకొనేందుకు స్థలాన్ని కేటాయించాలన్నదే విశాఖ క్రైస్తవుల



రెవ.జార్జి చీడి



రెవ.మాత్యూ పీటర్



ఫా.పి.థామస్

మొట్టమొదటి కోరిక! సియం చంద్రబాబుగారూ! కాస్త కనికరించరూ!! అంటున్న విశ్వాస జనాంగం!!

విశాఖలో జరుగుతున్న ఇటువంటి వాటిపై సియం చంద్రబాబు ఎలా స్పందిస్తారో.. క్రైస్తవులందర్నీ ఏ విధంగా ఆకట్టుకొంటారో వేచి చూడాల్సిందే! సియం చంద్రబాబు క్రైస్తవులకిచ్చిన వరాలు తాము వింటున్నట్లు ఏనాటికీ హుళక్కికావన్న నమ్మకం అనేకుల్లో ఉంది. సియం చంద్రబాబు తప్పక నెరవేర్చేట్లు ప్రార్థనలు చేస్తూ భరోసా కలిగున్నారు విశాఖ క్రైస్తవులు.

**సమాధుల దొడ్డి స్థలంపై గత దశాబ్ద కాలంగా జరుగుతున్న అనేక పరిణామాలనుగూర్చి చర్చించడానికి విశాఖ క్రైస్తవనాయకులను, పెద్దలను, సంఘస్తులను ఓ ప్రత్యేక సమావేశానికి ఆహ్వానిస్తున్నారు సెమెట్రీబోర్డు కార్యవర్గం వారు. అందుకు 11-9-2017 తేదీ నిర్ణయించారు. వేదిక గొల్లలపాలెం లోనున్న ఐపిసి చర్చ్. కాబట్టి అవకాశం ఉన్నవారందరూ పాల్గొని తమ అమూల్యమైన అభిప్రాయాలను తెలియపర్చాలని వారు కోరుతున్నారు.**

విశాఖ క్రైస్తవులు సమాధుల దొడ్డి స్థలానికై ఎన్నో ఏళ్లగా చేస్తున్న ప్రయత్నాలకు తనవంతు తగిన సహకారమందిస్తామని ముందుకు వచ్చారు "ఎపి క్రిస్టియన్ లీడర్స్ ఫోరం" వ్యవస్థాపకులు ఆలీవర్ రాయి. గతంలోకూడా సమాధుల దొడ్డి కోసం జరిగిన ర్యాలీకి ఆయనందించిన సహాయ సహకారాలను గుర్తు చేసుకున్నారు నాయకులు.




ఆలివర్ రాయి

## విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్

## వివాదాలు ఇంకెన్నాళ్లు?!

విశాఖపట్నంలో క్రీ.శ.2014లో సుందరంగా నిర్మించబడి ప్రారంభించబడింది ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్. గత దశాబ్ద కాలంగా సెక్రటరీగా సేవలందిస్తున్న రెవ.ఎం.పి.సాలొమోన్ రాజు హయాంలోనే అనేక కష్టనష్టాల మధ్య, వివాదాల మధ్య నిర్మాణం సాగింది.. ప్రారంభించబడింది! అలాంటి సంఘంలో తలెత్తిన వివాదం ఇంకెన్నాళ్లు అన్నది విశాఖలో ఇప్పుడు అనేక చర్చలకు దారితీస్తోంది. (మిగతా 6లో)

## కనబడుట లేదు



ఈ ఫొటోలో కనిపిస్తున్న వ్యక్తి మా తండ్రిగారైన శ్రీ మద్దిరాల పరసయ్య గారు. ఆయన పుట్టిన తేదీ 4-3-1944. మేము విజయవాడ వాస్తవ్యులం. నులకపేట మా ఊరు. 15-07-2011న మా తండ్రిగారు మంగళగిరి – తాడేపల్లి మధ్యలోనున్న నులకపేటలో ఇంటినుండి వెళ్లిపోయారు. అప్పట్నుంచీ మేము వెతుకుతూనే ఉన్నాం. ఆయన మీలో ఎవరికైనా, ఎక్కడైనా కనబడితే వెంటనే మాకు తెలియజేస్తారని ఆశిస్తున్నాం. ఉద్యోగరీత్యా మేము విశాఖపట్నంలో ఉంటున్నాం. ఆయన రాకకోసం ఎదురుచూస్తూనే ఉన్నాం. ఆయన ఎక్కడున్నా వెంటనే రావాలని కోరుకుంటూ దేవున్ని ప్రార్థిస్తున్నాం. మీరూ ప్రార్థించాలని కోరుతున్నాం. నాన్నగారూ! మీరెక్కడున్నా వెంటనే తిరిగి వచ్చి మమ్మల్ని సంతోషింపజేస్తారని ఆశిస్తున్నాం. ఇట్లు.. *మీ కుమార్తె విజయకుమారి మరియు కుటుంబీకులు.*

**అడ్రసు : శ్రీనివాస రెసిడెన్సి, టివిసి పాయింట్, ఆరిలోవ, విశాఖపట్నం - 40. ఫోన్ : 9885771982**







సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము ★

**బైబిల్ ( BIBLE ) అని అంటున్నారు అనేకులు! ఈ పిలుపు తప్పుకాదా?!**
(వివరణ తదుపరి 'క్రైస్తవనాడు'లో)

**భార్యను విడిచినవాడు క్రైస్తవుడే కాడు!**
విశ్వాసులూ ! మీ బోధకుని పరిస్థితేంటి?!
వాక్యానుసార వివరణ తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో -బ్రదర్ వైకెయార్

# సర్వోన్నతుడు



**(మొదటిపేజీ తరువాయి)** మరి కొందరు తమ సొంతవారిని బాగుచేసుకొనేవారుండవచ్చు. ఇంకొందరు ఎవరికి ఏమీ చేయక తమ కుటుంబాన్నే చూసుకుంటారనే పేరు పొందిన వారిగా, అలా ప్రసిద్ధి చెందినవారిగా కనబడతారు. ఎవరెలావున్నా, ఎవరేమనుకున్నా ఎన్నికైనవారు దేవుని చిత్తప్రకారమే ఎన్నికైనారని బైబిలు చదువు వారు సులువుగా ఆకళింపు చేసుకోగలరు. దేవునికి సర్వసృష్టి పైనను అధికారముందంటే ఆస్తికులకు (దేవుని నమ్మువారు) ఎటువంటి ఆక్షేపణ ఉండదు. దేవుడే మానవుల రాజ్యంపైన అధికారని, ఆయన ఎవనికి ఇస్తే వారికే అధికారం ఉంటుందని పైనున్న లేఖన భాగం స్పష్టం చేస్తుంది. దేవుడే అలా ఏర్పాటుచేస్తే కొందరు నాయకులు అక్రమాలకు పాల్పడుదురెందుకని అను మానం రావడం సహజం. ఎన్నికలప్పుడు వారు గెలవక ముందు హృదయంలో ప్రజలపట్ల ఎంతో కొంతశాతం యదార్థత కలిగివుంటారు. ప్రజలకేమైనా చేయాలి అనే మంచి ఆలోచనలే కలిగి వుంటారనే విషయం సత్యదూరం కాదు. ప్రచారం మొదలుపెట్టినప్పటి నుండి గెలుచువరకు అందరిని కలుపుకుంటూ పోతారు. అందరివాడనని ప్రకటించుకుంటారు. గెలిచిన తరువాత వారిలో గల మిగిలిన శాతం మంచి చేద్దామన్న ఆ కొంత శాతాన్ని అనిచివేస్తుండుట అనేకుల్లో చూడగలుగుతున్నాం లేక వింటున్నాం. అప్పుడే వారి అసలు స్వరూపాలు బయలుపడ్తాయి. దేవునికి ఇవన్నియును తెలియును. ఆయన అంతరంగములనెరిగినవాడు. వీరు అలాంటివారని తెలిసినా దేవుడు ఎందుకు వారిని గెలిపించారు అన్న సందేహం రావచ్చు. దేవునికి అందరూ పిల్లలే గనుక ప్రేమ చూపుచూ వారు మారాలని, మారి మిగిలిన తన పిల్లలందరికి మేలు చేయాలని ఆశించుట దేవుని సర్వోన్నతత్వానికి ఎంతైనా తగును. ఆ విధంగా అందరిలోనూ తన నామానికి మహిమ తెచ్చుకోవాలని దేవుని కోరిక. ఆ కోరిక తీరాలంటే క్రైస్తవులు పై విషయాలను గమనించి వాటిని ఉపమానాలుగా తీసుకొని దేవుని వాక్యంతో లోకానికి బోధించాలి. బోధ విన్నవారికి అందున్న యదార్థతను గమనించి సర్వోన్నతుడైన దేవుని మహిమ పరచాలి. ఈ లోకంలో దేవుడు కోరేదిదే! ఎందుకంటే లోకానికి చెడు చేస్తున్న పాలకులనైనా, దుష్టులనైనా దేవుడు వెంటనే చావాలని కోరరు. ఈ లోకంలోనే శరీరధారులైన మనుష్యుల్లోనే చెడిపోతున్న తమ పిల్లలను చంపే నైజం కనబడదు. బాగు చేయుటకు ప్రయత్నిస్తూనే ఉంటారు. చెడిపోయి దుష్టత్వాన్ని తామైనా లేక మిగిలిన వారు తట్టుకోలేనంత పరిస్థితి వచ్చినప్పుడు మాత్రమే తమ పిల్లల్ని తామే చంపే తల్లిదండ్రులను గూర్చి పత్రికల్లోను, మీడియాలోను అప్పుడప్పుడు చూస్తుంటాం. శరీరధారులైన మనుష్యులోనే ఇట్టి విధమైన ప్రవర్తన కనబడగా ఆత్మయైన దేవునిలో ప్రవర్తన మరెంతో సర్వోన్నతంగా కన్పడుతుందన్నది నమ్మాలి. కాబట్టే అట్టి దైవ వ్యతిరేకమైన ప్రవర్తన కలవారు మార్పు చెందుటకు దేవుడు ఎంతో అవకాశం ఇస్తాడు.ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న వారెందరో కూడా చరిత్రలో గలరు.

ఘనపరచుబడుచున్నారు. ఆనాడు ఆయన మానవునిగా మనతో సమానానుభవం కలవానిగా జీవిస్తూ దైవత్వం ఎలా ఉంటుందో చూపిన ప్రేమామయుడు. మానవు లందరును దైవతత్వంలో ఎలా జీవించవచ్చో మార్గం చూపిన మహామనిషే ప్రభువైన యేసుక్రీస్తు . ఆయన ద్వారా స్థాపించబడిన దేవుని రాజ్యం ఆనాటి నుండి ఈనాటి వరకు అప్రతిహతంగా కొనసాగు తుంది. పైన లేఖనంలో వ్రాయబడినట్లు దానికెన్నటికినీ నాశనము కలుగదు. ఆ రాజ్యంలో పాలివారైన క్రైస్తవులెందరో తమ తమ జీవితాలలో గల చెడు స్వభావాలు నిర్మూలించబడి క్రొత్త జీవితాలు జీవిస్తూ సజీవ సాక్షులుగా ఉంటున్నారు. వారు మరనేకులకు ఆశ్చర్యం కలిగించువారిగా, క్రీస్తుకు సజీవ సాక్షులుగా నేడు లోకంలో కనుబడుట క్రీస్తును ప్రకటించుట సుమా ! వారిలో ఎవరిని కదిపినా ఒక సజీవ సాక్ష్యం బయలుపడుతుంది. ప్రేమ అన్నింటిని కప్పునని, ప్రేమ నిత్యం నిలుచునని చెప్పిన ప్రభువైన యేసుక్రీస్తు సజీవ దర్పణాలే అనేక క్రైస్తవ జీవితాలు, క్రైస్తవులైనందుకు శ్రమను అనుభవిస్తే దానిని బట్టియే దేవుని మహిమ పరచాలనే అత్యద్భుత లేఖన భాగాన్ని వెరవేర్చుటకు ఇష్టపడువారే నిజ క్రైస్తవులు ,క్రీస్తును క్రీస్తుగా ఎరిగిన వారి జీవన విధానాలే వేరుగా ఉంటాయి. క్రీస్తును అంగీకరించుట అంటే మనస్సు మారుటే ! తమ మార్గం మార్చుకొనుటే అని గ్రహించాలి. మన ప్రభువైన యేసుక్రీస్తు వ్రాయబడిన విధంగా పోవుచున్నాడని వ్రాయబడింది. దేవుని ఉద్దేశ్యం ప్రవక్తల ద్వారా వ్రాయబడిందని,

ఆయన ఆ విధంగానే జీవించారని, క్రీస్తు తరువాత తరం వారు ఆయనను గూర్చి సాక్ష్యం వ్రాసారు. మరి మనం ఎలా పోతున్నామో ఆలోచించుకోవాలి. దేవుడు మన గూర్చి కూడా వ్రాసి ఉంటాడనుటకు సందేహమక్కరలేదు. తన కుమారుని గూర్చి వ్రాసిన దేవుడు మన గూర్చి వ్రాయడా ? తప్పక వ్రాస్తాడు. దేవుని చిత్తం ప్రకారం వ్రాయబడిన విధంగా అనగా ఆత్మ నడిపింపు ద్వారా మనం కూడా జీవించాలి. అపుడే మనం కూడా సర్వోన్నతుని పిల్లలమై ఉంటాము. దేవునియందు భయభక్తులు కలిగి జీవించాలి. దేవుని యెడల యేసుక్రీస్తు అలా జీవించునట్లు వ్రాయబడి సాక్ష్యం కలిగి వున్నారు. అందుకే నేటి ప్రపంచంలో మరెవ్వరికి లేని, రాని అధికృత గలవారై శక పురుషునిగి కీర్తించబడుతున్నారు. ఏమి చెప్పాలన్నా, ఏమి చేయాలన్నా ఆయన శకాన్ని బట్టియే చెప్పాలి. లేఖనాలను బట్టి, లోకాన్ని తన క్రీస్తు శకం ద్వారా శాసించుటను బట్టి ఆయన సర్వం మీద ఉన్నతునిగా కనుబడుట వలన ఆయనను సర్వోన్నతునిగా భావించుట అతిశయోక్తి కానేరదు. ఆలోచించండి!



## పరిశుద్ధాత్మ అంటే పావురమా?!

పరిశుద్ధాత్మన్ని 'పావురము' గా అనగా ఓ 'పక్షి' గా మార్చిన పూర్వతరం వారికి, దాన్నే 'గుడ్డి' గా అనుసరిస్తూ ఇప్పటికీ చెబుతూ, టివిల్లో చూపుతున్న వారిని ఏమనగలం? పరిశుద్ధ గ్రంథంలో – "నా సేవకుని కంటే 'గుడ్డివాడెవడు' అని దేవుడన్నట్లు" మనం అనగలం! ఇంకా ఏమనగలమోరాబోయే 'క్రైస్తవనాడు' పేపర్లలో వివరిస్తాం. ఆ యా బోధకుల(?) ఫోటోలతో సహా! చదివి వీలున్నంత మందితో ఆ యా విషయాలు పంచుకోవాలని కోరుతున్నాం. ఇది చదివి మార్పు చూపుతున్నవారినిబట్టి దేవునికి స్తోత్రము చెల్లిస్తున్నాం – బ్రదర్ వైకెయార్


**Living Word Theological College**

*Admissions are in progress*



Contact for more information and for prospectus at office :
# 101, YMCA Complex, S.D. Road,
Secunderabad - 3. T.S.
040-27804433
*Director : Dr.Dhana Raju Kota*




"దేవుని వాక్యం మానవుని చీకటి నుండి వెలుగులోకి నడిపిస్తుంది. విలువైన దేవుని ఉత్తమ గుణాలను ప్రచురించాలి. అలా ప్రకటించే వారిని దేవుడు బహుగా ఆశీర్వదిస్తారు."

వాక్యమైన దేవుడ్ని ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మీరు ప్రచారం చేస్తున్నందు వలన పుష్కర కాలం ప్రభువు మిమ్మును ఆశీర్వదించి మరో సంవత్సరంలో ప్రవేశపెడుతున్నందుకు ఆ ప్రభువుకే మహిమ. దేవుడు మిమ్మును ఆశీర్వదించును గాక.

**– బ్రదర్ కె.బాబూరావు & ఫ్యామిలి,** స్టీల్‌ప్లాంట్, విశాఖపట్నం.







'క్రైస్తవనాడు', నేటి తరం పత్రిక. ఈ కాలానికి అవసరం. పొగిడే వాళ్లేగాని, స్వలాభాన్ని ప్రక్కనపెట్టి నిజాన్ని భయటపెట్టేవాళ్లు లేరు. పేపరును 12 వసంతాలు కంకణం కట్టుకొని కనకరాజుగారు దీక్షతో నడిపించారు. వారి రచనలలోని హృదయ స్పందన నా హృదయాన్ని తాకిన సందర్భాలు ఎన్నో. వారి కృషి దేవుని పరిచర్యలో ఇంకా ఎదగాలని దేవున్ని ప్రార్థిస్తున్నాను.

**– రెవ.కుమార్ దాస్ విల్లూరి**
విశాఖపట్నం.




**Congratulation and Best Wishes on the Occasion of 12th Anniversary Celabrating of 'Christavanaadu' Magazine. May God Bless Abundantly.**



ఆధ్యాత్మిక వార్తా పక్షపత్రికైన 'క్రైస్తవనాడు' క్రైస్తవ క్రమశిక్షణను, విలువలను అందరికీ తెలియజేసే పత్రిక మరియు పూర్తిగా బైబిల్లో ఉన్న సత్యాలను ఉన్నది ఉన్నట్లుగా వ్రాసే పత్రిక. ఎవరికీ, దేనికీ భయపడకుండా దేవునివైపు చూస్తూ ముందుకు సాగుతుంది.

**వై.బాబూరావు మరియు కుటుంబం,** మురళీనగర్, విశాఖపట్నం.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక





బ్రదర్ వై కనకరాజు (హోలీ బైబ్లిసిస్ట్)

# మారాల్సిందే

దేవుని తెలిపే బోధైనా, బతుకైనా తేడాగా అన్పిస్తే.. మారాల్సిందే. అందుకు మేలుకరమనిపించే వాటిని వెదకాల్సిందే. వెదకితే దొరుకుతుందన్నది యేసు మాట. అలా దొరికినదాన్ని చేపట్టాల్సిందే. లేకుంటే.. బ్రతుకు రాను రాను భ్రష్టత్వంలోకి దిగజారుతుంది. అప్పుడేడిస్తే ప్రయోజనం శూన్యం అన్నది పెద్దల హితవు. ప్రతి దినం తన సాక్ష్యాన్ని లోకాన బలపరచుకోవాలన్న వారు ఎల్లప్పుడు వెదకేది మేలుకరమైన వాటినే. అట్టివారి జీవన విధానం ఆదర్శప్రాయంగా లోకానికి కనబడుతుంది. ఈ మధ్యకాలంలో క్రైస్తవ బోధకుల్లో చిత్ర విచిత్రాలు విశ్వాసులకు తెలుస్తున్నాయి. జీవన విధానంలో భార్యతో గొడవలు.. విడిపోవడాలు. అందుకు బైబిల్లో ఓ వాక్యాన్ని అడ్డం పెట్టుకోడానికి ప్రయత్నించడం. ఆ వాక్యం అలాంటి భావాన్నివ్వకపోయినా దాన్ని తమ భ్రష్టత్వానికి తగ్గట్లు వివరించేసుకోవడం ఎక్కువైపోతుంది. సత్యమేంటో వారు ఎరుగరు. ఆ అవసరం, అందుకు తగ్గ జ్ఞానం వారికుండదు. అలాగే మరికొన్ని తప్పులనూ చేస్తూ అవి తప్పులు కావన్నట్లు మరికొన్ని బైబిలు వాక్యాలను వల్లెవేయడం పరిపాటిగా చేసుకొంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లో విశ్వాసులే వారి భ్రష్టత్వాన్ని గురించి, వాక్య వక్రీకరణల గురించి చర్చించుకొంటున్నారు. బైబిల్లోగల ఏ వాక్యమూ వారు చేస్తున్న తప్పులకు వత్తాసుపలుకదన్నది గమనార్హం. కాని, ఆ యా సేవకుల మాటే మా బతుకులకు శిరోధ్యార్యం అన్నట్లు భావించే మంద ఉండుట అట్టి సేవకులకు బలం. వారికి దేవుని వాక్యం యెడల భయభక్తుల్లేవన్నది వాని ప్రవర్తనలను బట్టి ఎవరికైనా ఇట్టే తెలిసిపోతుంది. ఇది చదివిన తర్వాత అలాంటి బోధకులుంటారా? అని మీకన్పిస్తే.. రాబోవు 'క్రైస్తవనాడు' పేపర్లు మిస్సవకుండా చదవండి. ఫోటోలతో సహా అలాంటి భ్రష్టబోధకులను పాఠకులకు పట్టి అప్పగిస్తాం. ఇప్పటికే ఎందర్నో పాఠకులకు బహిరంగపర్చాం. దేవుని వాక్యాన్ని తమ చెడ్డ కార్యాలకు తగినట్లు ఎవరు వక్రీకరించుకున్నా విడువము. అంతకు ముందే అలాంటివారు 'మారాల్సిందే' అని మరోసారి తెలుపుతున్నాం. సరిచేసుకొనుటే క్రైస్తవం. అది దేవుని దృష్టికి అనుకూలమైనదని హితవుపలికే వారి శాతం రోజురోజుకి ఎక్కువౌతున్నందుకు 'దేవునికి స్తోత్రము' చెల్లిస్తూ...

(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై మరోసారి ఇవ్వడమైనది!)

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్

**CHRISTAVANAADU**
**Andhra Bank**
***Current A/C* : 13 96 111 00 00 00 52**
IFS Code : ANDB0001396
Adarsha Nagar Branch, Visakhapatnam

**Y.DHANA RAJU**
**State Bank of India**
**S/B A/c No.: 34513409917**
IFS Code : SBIN0010602
Vishalakshi Nagar, Visakhapatnam

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**

చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండని కోరుతున్నాం.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!



రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

■ బ్రదర్ వై.లీలా రవిరాజు



## *యోబు గ్రంథం నుంచి...*

*మనుష్యులు చీకటికి అంతము కలుగజేయుదురు* ★

పై మాట నేటి మన జీవితాలలో అక్షర సత్యంగా నిరూపించబడింది. రాత్రివేళలలో మనుష్యులు పగటి వలే పని చేసుకొనునట్లేగాక రాత్రి వేళలలో క్రీడా కార్యక్రమాలు జరుగుటా మనకు తెలుసు. విద్యుత్తు, దీపాలు కనిపెట్టిన మనుషులు తరువాత ప్రపంచ జీవన విధానమే మారిపోయింది. దేవుని గ్రంథంలో వ్రాయబడిన పైమాట చూసి ఆ రోజులలో అప్పటివారు ఎంతో ఆశ్చర్యపోయి ఉండవచ్చు. అప్పటికి వారు ఆ మాట నెరవేర్పు చూడలేదు. ఆ మాట ఇప్పుడు మన జీవితాలలో నెరవేరింది.

జనులు తిరుగు స్థలములకు చాలా దిగువగా మనుష్యులు సొరంగము త్రవ్వుదురు ★

ఈ రోజు బంగారమైన, వెండైనా, మరేలోహమైనా, ఆఖరుకు బొగ్గైనా మనకు లభించాలంటే సొరంగాలు త్రవ్వి తీయవలసిందే కాని భూమిపై అవి లభించవు. కోలారు గనులు కాని, సిగరేణి బొగ్గు గనులు భూమికి ఎంతో లోతుగా త్రవ్వుతూ తీయుట మనకు తెలిసిన నిజం కొన్ని నగరాల్లో మెట్రో రైలు ప్రయాణం సొరంగ మార్గాల ద్వారానే. దేవుని గ్రంథంలో గల పైమాట నెరవేర్పు ఇప్పటి మన జీవన విధానంలో కొత్తేమీ కాదు, పాతవిషయమే.

నీళ్ళు ఓడిగిలిపోకుండ వారు జలధారలకు గట్టు కట్టుదురు ★

ఈ రోజు ప్రపంచ దేశాలు ఒకరివి చూసి ఇంకొకరు నదులపై డ్యాములు నిర్మించి నీటిని నిలువ చేసి ఉంచుట మనకు తెలుసు. నదీ జలాలు వ్యర్థముగా సముద్రంలో కలువకూడదని ఆనకట్టలు కడుతున్నారు. ఆ నీటిని పంట పొలాలకు, త్రాగునీటి అవసరాలకు వాడుట మనకు తెలిసిన సంగతే. ఈ మధ్యే చైనా దేశంలో కట్టిన అతి పెద్ద డ్యాము గురించి టీవీలలో చూపించారు. పాత డ్యామును విరగగొట్టుట కూడా చూపించారు. మన రాష్ట్రంలోనే ఇప్పుడు ప్రభుత్వం అత్యధికంగా ఇటువంటి డ్యాములు కట్టి ప్రజావసరాలు తీర్చుటకు చిత్తశుద్ధిగా పని చేస్తున్నట్లు ప్రకటించుట ప్రతి దినం మనం టీవీలలో, పేపర్లలో చూస్తుంటాము.

భవిష్యత్తులో మానవులు ఎలా ఉంటారు, ఏమి చేస్తారు అని మానవ మాత్రులెవ్వరూ చెప్పలేరు. ఇది కాదనలేని నిజం. భవిష్యత్తు చెప్పగలవాడు దేవుడే అని ఆస్తికులు నమ్ముట తప్పు కాదు సుమా.. పరిశుద్ధ గ్రంథం ద్వారా భవిష్యత్తు చెప్పిన దేవుడు మానవులచే ఎల్లవేళలా పూజార్హుడు. పరిశుద్ధ గ్రంథంలో ఇటువంటివనేక దేవుని మాటలు కలవు. మీ 'క్రైస్తవనాడు' వాటిని ధారావాహికంగా ప్రచురిస్తుంది.

మీకు తెలిసినవి మీరు కూడా పంపి సహకరించండి. అనేకులకు మేలుకరంగా పరిశుద్ధ గ్రంథం యొక్క ఔనత్యాన్ని లోకానికి తెలియచేయు వారిలో మీరు ఒకరవ్వండి.

భూమిని దాని స్థలములో నుండి కదలించువాడు ఆయనే ★

మానవులు చాలాకాలం క్రితం వరకు ఈ భూమి కదలదని సూర్యుడే భూమిచుట్టూ ప్రదక్షిణాలు చేస్తాడని నమ్మేవారు. నేటి విజ్ఞాన వేత్తలు భూమి కదులుతుందని ఆనాడు పరిశుద్ధ గ్రంథం నందు వ్రాయబడిన మాట నిజమని అందరూ తెలుసుకునేటట్లు నిరూపించుట మనకు తెలుసు.

శూన్యమండలముపైని భూమిని వ్రేలాడచేసెను ★

భూమి బల్లపరుపుగా ఉందని భూమి ఎక్కడుందో తెలియని రోజులలోనే భూమి శూన్యంలో వ్రేలాడుతుందని వ్రాయబడిన పరిశుద్ధ గ్రంథం నందు వచనం మానవులకు ఆశ్చర్యం కలిగిస్తుంది. అది నిజమని నేటి దినాలలో మనందరకు తెలిసిన సంగతే.

పర్వతములను వాటి కుదుళ్ళ సహితముగా బోర్లద్రోయుదురు ★

ఈ విషయం నేటి మన జీవితాలలో చూస్తున్నాం. రకరకాల యంత్రాలు కనిపెట్టి మనుష్యులు పర్వతాలకు పర్వతాలనే తీసివేస్తున్నారు. రోడ్లను నిర్మిస్తున్నారు. క్వారీ కొరకు త్రవ్వేస్తున్నారు.

బండలలో వారు బాటలు కొట్టుదురు ★

ఎన్నో పర్వతాలమీద గల ఇళ్ళకు, ఆలయాలకు, ప్రసిద్ధి స్థలాలకు మనుష్యులు బండలమధ్య రోడ్లను నిర్మించుట మనకు ఇప్పటికాలంలో తెలియని సంగతికాదు.

గాలికి ఇంతబరువు ఉండవలెనని ఆయన నియమించినప్పుడు ★

నేటి ఆధునిక శాస్త్రవేత్తలు గాలికి కూడా బరువుందని నిరూపించు వరకు పైమాట లోకాన్ని ఎంతో గలిబిలి చేసి ఉండవచ్చు. గాలికి బరువుంటుందని సామాన్యులు ఊహించలేరు.

భూమి లోపల అగ్నిమయమైనట్లుండును ★

భూమి లోపల అగ్ని (అత్యధిక ఉష్ణోగ్రత) ఉందని, అది ఇనుప శిలలను కూడా కరిగించేంత గొప్పదని, అగ్ని ద్రావకం వలే మరుగుతుందని శాస్త్రవేత్తలు నేటి దినాలలో చెప్పిన విషయం జగద్వితం.

ఆనాటి మనుష్యులకు అందని సంగతులు మీరు చదివారు. అవి ఈనాడు మానవులు విజ్ఞానంతో నిజమని నిరూపించారు. ఎటువంటి యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం లేని రోజులలో వ్రాయబడిన పైమాటలు కల్పనాకథలని కొట్టివేయుటైనా, అనుకొనుటైన పొరపాటు. అవి దేవుని మాటలు. ఆయనే బయలుపరచగా ప్రవక్తలు వ్రాసినవవి. వాటిని చదివి గ్రహించిన వారెవరైనా ఆ సంగతులు మానవ జ్ఞానానికి అతీతమైనవని చెప్పక తప్పరన్నది క్రైస్తవ పండితుల ప్రగాఢ నమ్మకం.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601, 9866113513

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9346960601

# ప్రాముఖ్యమైన పరిశుద్ధాత్మ బహుమానం



బిషప్.ఎం.ఎ.పాల్

పరిశుద్ధాత్మ పరిచర్య మరియు యేసుక్రీస్తును గూర్చిన ఒక ముఖ్యమైన ప్రవచనం యెషయా గ్రంథంలో మరియు జెకర్యా గ్రంథంలో వ్రాయబడియుంది.

**ప్రభువగు యెహోవా ఆత్మ నా మీదికి వచ్చియున్నది దీనులకు సువార్తమానము ప్రకటించుటకు యెహోవా నన్ను అభిషేకించెను. నలిగిన హృదయముగలవారిని దృఢపరచుటకును చెరలోనున్న వారికి విడుదలను బంధింపబడినవారికి విముక్తిని ప్రకటించుటకును యెహోవా హితవత్సరమును మన దేవుని ప్రతిదండన దినమును ప్రకటించుటకును దు:ఖాక్రాంతులందరిని ఓదార్చుటకును సీయోనులో దు:ఖించువారికిని (ఉల్లాసవస్త్రములు) ధరింపజేయుటకును బూడిదకు ప్రతిగా పూదండను దు:ఖమునకు ప్రతిగా ఆనందతైలమును భారభరితమైన ఆత్మకు ప్రతిగా స్తుతి వస్త్రమును వారికిచ్చుటకు ఆయన నన్ను పంపియున్నాడు. యెహోవా తన్ను మహిమపరచుకొనునట్లు నీతియను మస్తకీవృక్షములనియు యెహోవా నాటిన చెట్లనియు వారికి పేరు పెట్టబడును** (యెషయా 61:1-3)

**దావీదు సంతతి వారిమీదను యెరూషలేము నివాసులమీదను కరుణనొందించు ఆత్మను విజ్ఞాపనచేయు ఆత్మను నేను కుమ్మరింపగా వారు తాము పొడిచిన నామీద దృష్టియుంచి, యొకడు తన యేక కుమారుని విషయమై దు:ఖించునట్లు, తన జ్యేష్ఠపుత్రుని విషయమై యొకడు ప్రలాపించునట్లు అతని విషయమై దు:ఖించుచు ప్రలాపింతురు** (జెకర్యా 12:10)

క్రొత్తనిబంధన గ్రంథంలో యేసుక్రీస్తు శిష్యులకు ఎన్ని ఆటంకాలు ఎదురైనా యేసుక్రీస్తును గూర్చి ప్రవచనాత్మకంగా దేవుని ఆత్మ నడిపింపుతో ప్రకటించడం మనం బైబిల్లో చూడగలం.

**అప్పుడు వారిని పిలిపించి - మీరు యేసు నామమునుబట్టి యెంతమాత్రమును మాటలాడకూడదు, బోధింపను కూడదని వారికాజ్ఞాపించిరి. అందుకు పేతురును యోహానును వారిని చూచి - దేవుని మాట వినుటకంటే నీ మాట వినుట దేవుని దృష్టికి న్యాయమా? మీరే చెప్పుడి; మేము కన్నవాటిని విన్నవాటిని చెప్పక ఉండలేమని వారికి ఉత్తరమిచ్చిరి. ప్రజలందరు జరిగినదాని గూర్చి దేవుని మహిమపరచుచుండిరి గనుక సభవారు ప్రజలకు భయపడి, వీరిని శిక్షించు విధమేమియు కనుగొనలేక వీరిని గట్టిగా బెదరించి విడుదల చేసిరి** (అపొ.కా. 4:18-21)

యేసు చేసిన పరిచర్యలో పరిశుద్ధాత్మ ఎంతో ముఖ్యపాత్ర పోషించింది. అదేవిధంగా మన జీవితంలో పరిచర్య అనేది అత్యంత ప్రాముఖ్యమైనది. అందుకు మనకు ఎల్లప్పుడు పరిశుద్ధాత్మ నడిపింపు తోడైయుంటుంది.

**నేను నీతో చెప్పవలసినవి ఇంక అనేక సంఘతులు కలవు గాని ఇప్పుడు మీరు వాటిని సహింపలేరు. అయితే ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మీరు సత్యమంతయూ గ్రహించునట్లు ఆయన మిమ్మును నడిపించును; ఆయన తనంతట తానే ఏమియూ బోధింపక, వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును** (యోహాను 16:12,13)

పరిశుద్ధాత్మ దైవిక వ్యక్తిగా వెల్లడిచేయబడింది. మరియు ఇది స్పష్టంగా సువార్తలో చెప్పబడింది.

**నేను తండ్రిని వేడుకొందును, మీయొద్ద ఎల్లప్పుడు ఉండుటకై ఆయన వేరొక ఆదరణకర్తను, అనగా సత్యస్వరూపియగు ఆత్మను మీకనుగ్రహించును. లోకము ఆయనను చూడదు, ఆయనను ఎరుగదు గనుక ఆయనను పొందనేరదు; మీరు ఆయనను ఎరుగుదురు. ఆయన మీతోకూడ నివసించును, మీలో ఉండును** (యోహాను 14:16,17).

నీవు నాయందు యుంచిన ప్రేమ వారియందు ఉండునట్లు, నేను వారియందు ఉండునట్లును, వారికి నీ నామమును తెలియజేసితిని, ఇంకను తెలియజేసితినని చెప్పెను (యోహాను 17:26).

**తండ్రియొద్దనుండి మీయొద్దకు పంపబోవు ఆదరణకర్త, అనగా తండ్రి యొద్దనుండి బయలుదేరు సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు ఆయన నన్ను గూర్చి సాక్ష్యమిచ్చును** (యోహాను 15:26)

**అయితే నేను మీతో సత్యము చెప్పుచున్నాను, నేను వెళ్లిపోవుట మీకు ప్రయోజనకరము, నేను వెళ్లనియెడల ఆదరణకర్త మీయొద్దకు రాడు, నేను వెళ్లినయెడల ఆయనను మీయొద్దకు పంపుదును. ఆయన వచ్చి పాపమును గూర్చియు నీతిని గూర్చియు తీర్పును గూర్చియు లోకము ఒప్పుకొనజేయును. లోకులు నాయందు విశ్వాసముంచలేదు గనుక పాపమును గూర్చియు, నేను తండ్రియొద్దకు వెళ్లుటవలన మీరికను నన్ను చూడరు గనుక నీతిని గూర్చియు ఒప్పుకొనజేయును. నేను నీతో చెప్పవలసినవి ఇంక అనేక సంఘతులు కలవు గాని ఇప్పుడు మీరు వాటిని సహింపలేరు. అయితే ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మీరు సత్యమంతయూ గ్రహించునట్లు ఆయన మిమ్మును నడిపించును; ఆయన తనంతట తానే ఏమియూ బోధింపక, వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును. ఆయన నా వాటిలోనివి తీసుకొని మీకు తెలియజేయును గనుక నన్ను మహిమపరచును. తండ్రికి కలిగినవన్నియు నావి, అందుచేత ఆయన నావాటిలోనివి తీసుకొని మీకు తెలియజేయునని నేను చెప్పితిని** (యోహాను 16:7-15).

క్రీస్తు భూమిపై జీవించిన కాలంలో శిష్యులకు ప్రార్థన ద్వారా పరిశుద్ధాత్మను పొందమని చెప్పారు.

**పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగువారికి ఎంతో నిశ్చయముగా పరిశుద్ధాత్మను అనుగ్రహించుననెను** (లూకా 11:13).

యేసుక్రీస్తు తన పరిచర్యాకాలంలో మీకు ఆదరణ కలిగే విధంగా తండ్రిని వేడుకొంటానని శిష్యులకు భరోసానిచ్చారు.

**నేను తండ్రిని వేడుకొందును, మీయొద్ద ఎల్లప్పుడు ఉండుటకై ఆయన వేరొక ఆదరణకర్తను, అనగా సత్యస్వరూపియగు ఆత్మను మీకనుగ్రహించును. లోకము ఆయనను చూడదు, ఆయనను ఎరుగదు గనుక ఆయనను పొందనేరదు; మీరు ఆయనను ఎరుగుదురు. ఆయన మీతోకూడ నివసించును, మీలో ఉండును** (యోహాను 14:16,17).

పునరుత్థాన దినమందు సాయంకాలానా యేసుక్రీస్తు శిష్యులున్న మేడగదిలోనికి ప్రవేశించి వారిమీదకి పరిశుద్ధాత్మ ఊదినట్లుగా క్రింది వచనంలో కనబడుతోంది.

**ఆయన ఈ మాట చెప్పి వారిమీద ఊది - పరిశుద్ధాత్మను పొందుడి** (యోహాను 20:22).

కాని, యేసుక్రీస్తు మీరు శక్తిపొందునంత వరకు పట్టణంలోనే ఉండుడని వారికి చెప్పారు.

**ఇదిగో నా తండ్రి వాగ్దానము చేసినది మీమీదకి పంపుచున్నాను; మీరు పైనుండి శక్తి పొందువరకు పట్టణములో నిలిచియుండుడని వారితో చెప్పెను** (లూకా 24:49).

**అయినను పరిశుద్ధాత్మ మీమీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదైయ, సమరైయ దేశములయందంతటను భూదిగంతముల వరకును, నాకు సాక్షులై యుందురని వారితో చెప్పెను.**(అపొ.కా. 1:8)

పై వాక్యాలనుబట్టి పరిశుద్దాత్మ గూర్చిన ప్రవచనాలు తెలియపరచబడ్డాయి. చాలామంది క్రైస్తవులు ఈ విషయాన్ని గమనించక పరిశుద్ధ గ్రంథంలో వ్రాయబడిన సత్యాలను అర్థం చేసుకోలేకపోతున్నారు. పరిశుద్ధాత్మ పరిచర్యను నిర్వర్తించడంకోసం పరిశుద్ధాత్మను బహుమానంగా పొంది పరిచర్యలో జీవించాలని నా హృదయపూర్వక ప్రార్థన.

## తెలుసుకుందాం!

### సైన్స్

- ❖ హేలీ తోకచుక్క మరల "2062 సంవత్సరంలో కనిపించనుంది
- ❖ "షూ మేకర్-9" అనే తోకచుక్క బృహస్పతి గ్రహాన్ని "1994 సంవత్సరంలో" ఢీకొట్టింది.
- ❖ లెక్కపెట్టలేనన్ని అనేక నక్షత్ర సముదాయాన్ని "గెలాక్షి" అని అంటారు.
- ❖ నక్షత్రాలవలె గ్రహాలు స్వయం ప్రకాశకాలు కావు.
- ❖ విశ్వంలో కొన్ని నక్షత్రాలు సూర్యునికంటే పెద్దవి.
- ❖ మనకు (భూమికి) అతి సమీపాన ఉన్న నక్షత్రం "సూర్యుడు"
- ❖ సూర్యునికి మనకు (భూమికి) 150,000,000,000 మీటర్లు (1.5×10 మీటర్లు) దూరంలో ఉన్నాడు.
- ❖ కాంతి కిరణం ఒక సెకనుకు "మూడు లక్షల కిలోమీటర్లు" ప్రయాణిస్తుంది.
- ❖ గ్రహాలు కాంతిని విడుదల చేయలేవు.
- ❖ నక్షత్రాలు కాంతిని విడుదల చేస్తాయి.
- ❖ కొన్ని బిలియన్ల సంవత్సరాల తర్వాత నక్షత్రాలు కాంతిని విడుదల చేయడం ఆపేస్తాయి.
- ❖ కాంతిని విడుదల చేయడం ఆపేసిన నక్షత్రాలను చనిపోతున్న నక్షత్రాలు అని పిలుస్తారు.
- ❖ నక్షత్ర రాశులకు పేర్లను వాటి ఆకారం బట్టి పెట్టారు.
- ❖ వలయాకారపు గ్రహం "శనిగ్రహం"
- ❖ సూర్యుడి కంటే చాలా పెద్దగా ఉన్న నక్షత్రాలు చాలా చిన్నవిగా కనిపించడానికి గల కారణం మనకు (భూమికి) చాలా దూరం ఉండటం వలన అలా కనిపిస్తాయి.
- ❖ నక్షత్రాలు సూర్యునివలెనే కాంతితోపాటు ఉష్ణాన్ని విడుదల చేస్తాయి.

### చరిత్ర...

- ❖ క్రీ॥పూ॥ 100 జూలై 12 రోమన్ చక్రవర్తి జూలియస్ సీజర్ జననం. సీజర్ గౌరవార్థమే ఒక నెలకు జూలియస్ (ఇంగ్లీషు జూలై) అని పేరు పెట్టారు.
- ❖ 1570 మే 20 బెల్జియంకు చెందిన కార్టోగ్రాఫర్ అబ్రహాం ఆర్టెల్స్ తొలి ఆధునిక అట్లాసుకు తయారు చేశాడు.
- ❖ 1803 డిసంబర్ 20 లో ఫ్రాన్సు ఆధీనంలో ఉన్న "లూసియానా" (ప్రస్తుతం అమెరికాలో ఒక రాష్ట్రం)ను అమెరికా రూ. 2.7 కోట్లకు కొనుగోలు చేసింది.
- ❖ 1971లో భారత్ పాకిస్థాన్ యుద్ధం డిసెంబర్ 16న ముగిసింది. ఇకపై కాశ్మీర్‌లో కాల్పుల వివరణ పాటించాలని, ఇరుదేశాలూ 17న ఒక ఒప్పందానికి వచ్చాయి.
- ❖ 1932 మార్చి 19న 'సిడ్నీ హార్బర్ బ్రిడ్జ్' (ఆస్ట్రేలియా) ప్రారంభం.
- ❖ 1885 జూన్‌లో అమెరికన్లకు ఫ్రెంచ్‌వారు కానుకగా అందించిన "స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ" న్యూయార్క్ నగరానికి తరలివచ్చింది.
- ❖ 1780 జూన్ 23న నాటి ప్రధాని ఇందిరాగాంధీ కుమారుడు సంజయ్‌గాంధీ విమాన ప్రమాదంలో మరణించారు.
- ❖ ఫిబ్రవరి 19 1473 : భూమి తనచుట్టూ తాను తిరుగుతూ సూర్యుని చుట్టూ కూడా పరిభ్రమిస్తుందని ప్రతిపాదించిన నికోలస్ కోపర్నికస్ రాయల్ ప్రష్యాలో జన్మించారు.
- ❖ 2003 ఏప్రిల్ 9 : "ఆపరేషన్ ఫ్రీడం ఇరాక్" యుద్ధంలో అమెరికా సేనలు ఆదేశ రాజధాని బాగ్దాద్‌ను వశపరుచుకున్నాయి.

### సిల్లీన్యూస్


- ❖ ప్రపంచంలోని సగం జనాభాకు ప్రధాన ఆహారం వరి.
- ❖ న్యూజిలాండ్‌లో మనుషుల కంటే గొర్రెల సంఖ్య ఎక్కువ.
- ❖ ఏనుగు రోజుకు నాలుగు గంటలు మాత్రమే నిద్రపోతుంది.
- ❖ "ఇడియట్", "మోరన్" లాంటి పదాలు వైద్య పరిభాషలో ఒకప్పుడు రోగాలుగా ఉండేవి.
- ❖ ఉడుత అరటిపండు తొక్కను తీయగలదు.
- ❖ ఫ్రాన్స్ నుంచి "స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ" 350 భాగాలుగా అమెరికాకు వచ్చిందట!
- ❖ తాను చిన్నతనంలో స్నేహితులతో కలిసి పండులను దొంగిలంచానని నెల్సన్ మండేలా చెప్పుకున్నారు.

-సేకరణ వై.ఎల్. రవిరాజు.

# అపొస్తలుల కార్యములు - ఓ వివరణ!

**5**

**'అపొస్తలుల కార్యములు' పై వివరణలు ఇప్పటివరకు మీరు రకరకాలుగా వినుంటారు! అందుకు సంబంధించి ఓ వివరణ సీనియర్ పాస్టర్ ఎ.యం.అబ్రహాంగారి కలం నుంచి 'క్రైస్తవనాడు'కు ప్రత్యేకం!**



తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లాలో నివాసముంటున్న **పాస్టర్ ఎ.యం.అబ్రహాము** గారు ఏడు పదుల వయసులోనూ నిత్యం పరిశుద్ధగ్రంథాన్ని ధ్యానిస్తూ.. రచనలు చేస్తూనే ఉంటారు. సత్యాన్ని ఉన్నదున్నట్లు సమాజానికి అందించాలన్న ఆశయాన్ని పుష్కలంగా కలిగిన సీనియర్ పాస్టర్ రెవ.అబ్రహాము గారు అనుట అతిశయోక్తికాదు. వీరెంతో అనుభవజ్ఞులు.. నిగర్వి. అది వారింటికి వెళ్లేవాళ్లకి స్పష్టంగా కనబడుతుంది. వారి ఇతర రచనలు కూడా దీని తరువాత పాఠకులు చదువగలరు **- ఎడిటర్.**

ప్రశ్న : అపొ.కార్యములు 1:13-14 లో వ్రాయబడినట్లు అప్పటి అపొస్తలులు, సహోదరులు, స్త్రీలు ఏకమనస్సుతో ప్రార్థించారు. ఆ తదుపరి కూడ అట్లు ప్రార్థించారా? అపొ.కా.1:16లో వ్రాయబడిన ఇస్కరియోతు యూదా గురించి వ్రాయుము.

1) అపొ.కా.1:13,14 ప్రకారము అప్పటి 11 మంది శిష్యులు సహోదరులు, స్త్రీలు, యేసుక్రీస్తు వారికి 1:18లో ఆజ్ఞాపించిన ప్రకారము యెరూషలేము నందు మొదటిగా ఏకమనస్సుతోను, రెండవదిగా ఎడతెగకను ప్రార్థన చేయుచుండిరి. వారి సంఖ్య సుమారు 120 మంది. అట్లు వారు 10 దినములు ప్రార్థించి పరిశుద్ధాత్మను పొందుకొన్నారు.

2) వీరంతా ఏకమనస్సుతో మరియు ఎడతెగకను ప్రార్థించుట వారి ప్రత్యేకత. ఆ దినములలో అధికారులు, పెద్దలు శాస్త్రులు ప్రధానయాజకులు కూడుకొని యేసునామమున ఏమియూ ప్రకటించకూడదని పేతురు, యోహానులను బెదిరించిరి (అపొ.కా.4:5,6 4:18) ఇట్టి పరిస్థితిలోకూడా అప్పటి సంఘము ఏకమనస్సుతో దేవునికి మొఱ్ఱపెట్టిరి (అపొ.కా.4:23-30). అట్టివారి ప్రార్థన బట్టే భూమి కంపించెనని మరియు వారంతా పరిశుద్ధాత్మతో నిండుకొని శత్రువులు బెదిరించినను దేవుని వాక్యము ధైర్యముగా బోధించిరి.

పాఠము : నేడును క్రైస్తవులు అందరూ డినామినేషన్ (సంఘ) బేధములు పాటించకుండా ఏకమనస్సుతో భారత దేశము కొరకు మొఱ్ఱపెట్టిన యెడల భారత దేశములో అనేకులు రక్షణ పొందుకుంటారు.

3) ఇట్లు వీరంతా ఏకమనస్సుకలవారై ఉన్నందున దేవుడు అనేకమైన సూచక క్రియలను, మహత్కార్యములను అపొస్తలుల చేత జరిగించుచుండెను (అపొ.కా.5:12).

4) పౌలు భక్తుడు కూడా సంఘము ఏకభావము మరియు ఐక్యత పాటించవలెనని, అట్లు ఏకమనస్సు కలిగియుండుటను బట్టి దేవుడు మహిమపరచబడును అని వ్రాయుచున్నాడు (రోమా 15:6) కనుక నేటి సంఘము ఏకభావము ఏకమనస్సు కలిగి ఉండాలి.

5) ఆ దినములలో శిష్యులు (విశ్వాసులు) దేవుని ప్రార్థించుటలో ఏకమనస్సు కలిగి ప్రార్థించిరి. రెండవదిగా ఎడతెగక ప్రార్థించిరి (అపొ.కా. 1:14) నేడును ఇట్లు ప్రార్థించినప్పుడు దేవుడు నేటి సంఘములలో కూడ అందరిపై పరిశుద్ధాత్మను కుమ్మరిస్తాడు.

6) అప్పటి అపొస్తలులు కూడా ఎడతెగక ప్రార్థన చేయువారు మరియు ఎడతెగక వాక్యము ధ్యానించి వాక్యము ప్రకటించునపుడు దేవుని పరిచర్య మన దేశమునందు మరి ఎక్కువగా జరుగగలదు.

7) అప్పటి శిష్యులు (విశ్వాసులు) అపొస్తలుల బోధయందును, సహవాసము చేయుటయందును, రొట్టె విరుచుటయందును, ప్రార్థన చేయుటయందును ఎడతెగక ఉండిరి (అపొ.కా. 2:42-46)

పాఠము : నేడును మనము ఎడతెగక దేవుని వాక్యమునకు లోబడుటలోను, పరిశుద్ధుల సహవాసములో కూడుకొనుటలోను రొట్టె విరుచుటలోను, ప్రార్థన చేయుటలోను ఎడతెగక ఉండిన యెడల నేటి సంఘము మరి ఎక్కువగా ఆశీర్వదించబడును.

8) పౌలు భక్తుడు కూడా నేటి సంఘము ప్రార్థనయందు నిలకడగా (ఎడతెగక) ఉండవలెనని వ్రాసాడు (కొలస్సీ 4:2).

***అపొ.కా.1:15-25 నందు ఇస్కరియోతు యూదా గురించి వ్రాయబడి యుండగా ఆ వివరములు దిగువ నేర్చుకుందాము***

1) ఇస్కరియోతు యూదా యేసును పట్టుకొనిన వానికి త్రోవ చూపినవాడు (అపొ.కా.1:16)

2) ఇస్కరియోతు కు బదులుగా మత్తీయను అపొస్తులుడుగా దేవుడు ఏర్పరచుచున్నాడు (అపొ.కా.1:25,26)

3) 12మంది శిష్యులలో ఒకడుగా ఉండెను (అపొ.కా. 1:17)

4) అతని ఇల్లు పాడైపోవునుగాక దానిలో ఎవడును కాపురముండకపోవునుగాక అని అపొ.కా.1:20 నందు వ్రాయబడియున్నది. ఇట్లు సంభవించునని దావీదు రాజు ముందుగానే ప్రవచించాడు (కీర్తనలు 69:25) అతని ఉద్యోగము వేరొకడు తీసుకొనును గాక అని కూడ అపొ.కా.1:20 నందు వ్రాయబడియున్నది. ఇట్లు సంభవించునని దావీదు రాజు ముందుగానే ప్రవచించాడు (కీర్తనలు 109:8)

5) అతని ఉద్యోగము వేరొకడు తీసుకొనును గాక అని కూడ అపొ.కా.1:20 నందు వ్రాయబడియున్నది. ఇట్లు సంభవించునని దావీదు రాజు ముందుగానే ప్రవచించాడు (కీర్తనలు 69:25)

6) కీర్తనలు 109:6-17 వచనంలో యేసుక్రీస్తును అమ్మికొనిన ఇస్కరియోతు యూదా పండుకొను సుమారు 17 శాపములు, వాని, వాని, వాని, అని 17 విధములుగా వ్రాయబడివున్నవి.

పాఠము : మనము యేసుక్రీస్తును అమ్మికొనక ఎక్కువగా ప్రేమించినప్పుడు దేవుడు మనలను ఎక్కువగా ఆశీర్వదిస్తాడు.

7) ఒకప్పుడు యేసుక్రీస్తు ఇతనిని అపొస్తులుడుగా అభిషేకించెను (లూకా 6:12-21)

8) ఒకప్పుడు యేసుక్రీస్తు పరిచర్య ఇస్కరియోతు యూదా కూడ చేయుటకు అధికారము పొందియుండెను (మత్తయి 10:1-8, అపొ.కా.1:17)

9) జీవగ్రంథమునుండి ఇతని పేరు తుడిచి పెట్టబడెను (కీర్తనలు 69:28)

10) యేసుక్రీస్తు శిష్యులతో మాటలాడుచు "మీలో ఒకడు సాతాను" అని ఇస్కరియోతు యూదా గురించి చెప్పియున్నాడు (యోహాను 6:10, అపొ.కా. 1:17) మరియు ఇతడు నాశన పుత్రుడు అని కూడ యేసుక్రీస్తు చెప్పియున్నాడు (యోహాను 17:12)

11) ఇతడు యేసుక్రీస్తును 30 వెండి నాణెములకు అమ్మికున్నాడు (మత్తయి 27:9, జెకర్యా 11:13) చివరగా శాంతి కోల్పోయి ఆ వెండి నాణెములను దేవాలయములో పారవేసి ఉరి వేసుకొని చనిపోయెను (మత్తయి 27:3-5) ప్రధాన యాజకులు ఈ 30 వెండి నాణెములతో పరదేశులను పాతిపెట్టుటకు భూమిని కొన్నారు.

12) ఇతని పేరు జీవగ్రంథములోనుండి తుడిచి పెట్టబడెను (కీర్తనలు 69:28) అట్లు కాకుండా యేసుక్రీస్తును రక్షకుడుగా అంగీకరించిన మనము సమాజములో ఆయనకు ఒప్పుకొని ఆయనకొరకు సాక్షిగా జీవించాలి అదే సమయములో పదిమంది ముందు ముత్యము వేయకూడదు నీటి సమాజములో యేసుకు సాక్షిగా జీవించునపుడు పామువలె వివేకమును, పావురమువలే నిష్కపటులునై ఉండాలి (మత్తయి 10:16).

# దైవజనులు



**బ్రదర్ ఎస్.ఆర్.తిరుగుళ్ల**
చర్చ్ ఆఫ్ క్రైస్ట్
చీపురుపల్లి, విజయనగరం.

**(ఆగస్టు 1-15 సంచిక తరువాయి)** దైవజనుని నోట కానిమాటరాదు. వృధామాట, చాడీలు చెప్పునోటిని దేవుడు వాడు కొనడు. పౌలు మహాసభవారిని తేరిచూచి సహోదరులారా, నేను నేటివరకు కేవలము మంచి మనస్సాక్షి గలవాడనై దేవుని యెదుట నడుచుకొనుచుంటినని చెప్పెను. అందుకు ప్రధాన యాజకుడైన అననీయ - అతని నోటి మీద కొట్టుడని దగ్గర నిలిచియున్న వారికి ఆజ్ఞాపింపగా పౌలు అతనిని చూచి - సున్నము కొట్టిన గోడా, దేవుడు నిన్ను కొట్టును; నీవు ధర్మశాస్త్రము చొప్పున నన్ను విమర్శింప కూర్చుండి, ధర్మశాస్త్రమునకు విరోధముగా నన్ను కొట్టనాజ్ఞాపించుచున్నావా అనెను. దగ్గర నిలిచియున్న వారు - నీవు దేవుని ప్రధానయాజకుని దూషించెదవా? అని అడిగిరి. అందుకు పౌలు, సహోదరులారా, ఇతడు ప్రధానయాజకుడని నాకు తెలియలేదు. 'నీ ప్రజల అధికారిని నిందింపవద్దు' అభి వ్రాయబడియున్నదనెను (అపొ.కా.23:1-5). అయితే 2తిమోతి 2:16 చెప్పినదేమనగా, అపవిత్రమైన వట్టి మాటలను విముఖడవైయుండుము. అట్టి మాటాలాడువారు మరి యెక్కువగా భక్తిహీనులగుదురు" మరియు దైవజనుడు దేవుని వాక్యమును కలిపి చెరపడు. తన కప్పగించిన పని కొరకు ప్రాణమును కూడా లెక్కచేయడు. ఇందును

గూర్చి అపొ.కా.20:24లో పౌలు వ్రాయునదేమనగా, "అయితే దేవుని కృపా సువార్తను గూర్చి సాక్ష్యమిచ్చుటయందు నాపరుగును నేను తుదముట్టింప వలెనని నా ప్రాణమును నాకెంత మాత్రమును ప్రియమైనదిగా ఎంచుకొనుటలేదు". అలాగే ప్రభువైన యేసుతో ప్రజలధికముగా గుంపులు కూడి వెళ్లుచున్నప్పుడు వారివైపు తిరిగి ఆయన ఈ విధముగా పలికెను. ఎవడైనను నా యొద్దకు వచ్చి తన తండ్రిని తల్లిని భార్యను పిల్లలను అన్నదమ్ములను అక్కచెల్లెండ్రను తన ప్రాణమును సహా ద్వేషింపకుంటే వాడు నా శిష్యుడు కానేరదు (లూకా 14:25,26).

ఇదియును గాక దైవజనుడెపుడుగొప్ప విధేయత మరియు సాత్వికము కలిగియుండుము. క్రీస్తు శరీరధారియైయున్న దినములలో మహారోధనముతోను కన్నీళ్లతోను తన్ను మరణమునుండి రక్షింపగలవానికి ప్రార్థనలను, యాచనలను సమర్పించి భయభక్తులు కలిగియున్నందున ఆయన అంగీకరింపబడెననియు కుమారుడైయున్నను తాను పొందిన శ్రమలవలన విధేయత నేర్చుకొన్నట్లు హెబ్రీ 5:7,8 తెలియజేయుచున్నది. అట్లే మోషే భూమి మీదనున్న వారందరిలో మిక్కిలి సాత్వికుడు. అతని గూర్చి దేవనఅుని యిల్లంతటిలో నమ్మకమైనవాడని యెహోవాయేమిర్యాము, అహరోనులతో (మోషేకు అక్క, తమ్ముడు) మాట్లాడెను (సంఖ్యా 12:1-7)/ హేరోదు హేరోదియ యను తన సహోదరుడైన ఫిలిప్పు భార్యను పెండ్లి చేసికొనినందున ఆమెను చేర్చుకొనుట అతనికి న్యాయము కాదని బాప్తిస్మమిచ్చు యోహాను హేరోదును వారించెను. అయితే యోహాను నీతిమంతుడనియు, పరిశుద్ధుడనియు ఆ రాజు ఎరిగియున్నందున భయపడి అతనిని చెరసాలలో వుంచి కాపాడుచు వచ్చెను. ఒక ప్రముఖ విందులో హేరోదియ కుమార్తెకిచ్చిన మాట ప్రకారము యోహాను తల గొట్టించి, దానినొక పళ్లెములో పెట్టించి బహుమతిగా ఆమెకిప్పించెను. (మార్కు 6:17-29 చూడగలరు). కావున దైవజనుడు దేవుని సందేశాన్ని ప్రకటించుటకు భయపడడని తెలియుచున్నది. అట్లే ఆతడు తన పనిలో నమ్మకముగాఉండును. ఉదాహరణకు పౌలు కొరింథులోవున్న దేవుని సంఘమునకు అనగా క్రీస్తునందలి పరిశుద్ధులకు వ్రాసిన మొదటి పత్రిక 4:17లో తనకు ప్రియుడును, నమ్మకమైన కుమారునిగా తిమోతిని వారి యొద్దకు పంపుచున్నట్లును అతడు తనకు వలె నడుచుకొనుటయు మరియు బోధించుటయు జ్ఞాపకము చేయునని తెలిపెను. అట్లే హెబ్రీయులకు (3:2లో) వ్రాస్తూ దేవుని యిల్లంతటిలో మోషే నమ్మకముగా ఉండినట్టు, ఈయన (అపోస్తలుడును ప్రధాన యాజకుడైన యేసు) కూడా తన్ను నియమించిన వానికి (తండ్రియైన దేవునికి) నమ్మకముగానుండెను.

దైవజనుడు దేవునిపై ఆధారపడియుండుటయే గాక ఆయన మీదనే గురికలిగియుండును. అపొస్తలుడైన పౌలు ఫిలిప్పీయులకు పత్రికవ్రాస్తూ యిట్లు తెలిపెను. "సహోదరులారా, నేనిదివరకే పట్టుకొనియున్నానని తలంచుకొనను. అయితే ఒకటి చేయుచున్నాను; వెనుక ఉన్నవి మరచి ముందున్న వాటికొరకై వేగిరపడుచు క్రీస్తుయేసు నందు దేవుని ఉన్నతమైన పిలుపునకు కలుగు బహుమానమును పొందవలెనని, గురి యొద్దకే పరుగెత్తుచున్నాను" (ఫిలిప్పీ 3:13,14). అట్లే నెహెమ్యా 6:16 కూడా చూడవచ్చు. దైవజనుడు విభేదములు కలిగించడు. ప్రతి వ్యక్తి కొరకు (మరియు కుటుంబము, సంఘము కొరకు) ప్రయాసపడును, ప్రార్థించును. ఇందును గూర్చి ఫిలిప్పీ 1:3-11 చూడగా పౌలిట్లనుచున్నాడు. -"క్రీస్తు యేసు యొక్క దయారసమును బట్టి, మీ అందరి మీద నేనెంత అపేక్షకలిగియున్నానో దేవుడే నాకు సాక్షి. మీరు శ్రేష్ఠమైన కార్యములను వివేచింపగల వారగుటకు, మీ ప్రేమ తెలివితోను, సకలై విధములైన అనుభవ జ్ఞానముతోను కూడినదై అంతకంతకు అభివృద్ధి పొందవలెననియు, ఇందు వలన దేవునికి మహిమయు స్తోత్రమును కలుగునట్లు మీరు యేసుక్రీస్తు వలనైన నీతి ఫలములతో నిండు కొనిన వారై క్రీస్తు దినమునకు నిష్కపటులును, నిర్థోషులను కావలెననియు ప్రార్థించుచున్నాను". ఇదే పౌలు అక్కడి యూదులయిన ప్రజలకు గాని, పితురుల ఆచారములకు గాని వ్యతిరేకముగా ఏదియు చేయకపోయినను రోమీయుల చేతికి ఖైదీగా అప్పగింపబడియుండగా మరణమునకు తగు సేతువు లేక పోయినందున విడుదలకాబోయెను. అందుకు అడ్డు తగిలిన యూదులతో వివరాలు సీజర్ (కైసరు చక్రవర్తి)తో చెప్పుకొందుననెను. స్వజనము మీద నేరమేమియు మోపుట అతినకెంత మాత్రము యిష్టములేకనే యిట్లుచేసేనని, అదియును గాక మాటలాడుటకు వారిని అతనే పిలిచెనని అపొ.కా.28:17-20 చూడగా మనకు తెలియును.

నేటి దైవజనుడు కూడా దైవికముగా తగు ఆలోచన సంఘముపట్ల కలిగియున్నట్లు గ్రహించగలము.

## విశాఖపట్నం
## ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్
# వివాదాలు ఇంకెన్నాళ్లు?!

(మొదటిపేజీ తరువాయి) ఎన్నో ఏండ్లగా సంఘంలో వర్గపోరు గుంభనంగా ఉన్నట్లు వినబడేది. అదీనాటికి బయటపడి లాయర్ నోటీసుల వరకు వెళ్లింది. కోర్టులకూ వెళ్లిందని తెలుస్తోంది. గత 'క్రైస్తవనాడు'ల్లో అందుకు సంబంధించిన వివరాలు కొన్ని ప్రచురితమయ్యాయి. ఆ యా వివరాల్లోగల నిజాలు వివాదపడుతున్న ఇరుపక్షాల వైఖరిని బహిర్గతం చేసాయన్న సాక్ష్యాన్నిస్తున్నారు ఆ యా విషయాలను విన్న, తెలిసిన ఆ ప్రాంత క్రైస్తవులు. రెవ.ఎం.పి.సొలొమోన్ రాజు చేసిన, చేస్తున్న విషయాలపై కొందరు సంఘస్తులు ఇలా చెప్పుకొంటున్నారు..

గతంలో సుమారు రెండు మూడు దశాబ్దాల పైగానే సంఘ పెద్దలుగానున్న వారివల్ల సంఘాభివృద్ధి జరగనేలేదు.

రెవ.ఎం.పి.సొలొమోన్ రాజు సెక్రటరీగా సేవలందించడానికి వచ్చినది మొదలుకొని అభివృద్ధి ఎంతలా జరిగిందన్న దానికి సంఘ కార్యక్రమాలు, నిర్మాణ వ్యవహారాలే సాక్ష్యమిస్తుండగా మేం ప్రత్యేకంగా చెప్పాల్సింది ఏముంటుందంటున్నారు.

నూతన సంఘ నిర్మాణ ప్రారంభానికి ముందు సంఘంలో ఉన్న సొమ్ములతో నిర్మాణంగావించే పరిస్థితేలేదు. అవి కేవలం ఫిల్లర్స్ వేయడానికే చాలవు. అయినా, దేవుని మీద నమ్మకం, సంఘం యెడల ప్రేమతో నిర్మాణానికి శ్రీకారం చుట్టారు మా సొలొమోన్ రాజుగారు అంటూ విశ్వాసుల్లో కొందరు చెప్పుకొనుటా బహిరంగమే. అలా మొదలెట్టిన నిర్మాణం అనేక కష్టనష్టాలు, వివాదాలు, ఎగతాళుల మధ్య సాగుతూనే ఉందిగాని ఏనాడూ ఆగలేదు. ఆ సమయానే ఆయనకు మరణకరమైన యాక్సిడెంట్ జరిగింది. ఇక సంఘ నిర్మాణం పరిస్థితేంటని మేమెంతో దిగాలు చెందేవారం.. ప్రభువుని ప్రార్థించేవారం. ప్రభువు ఆయన్ని మరణశయ్యపై నుంచి లేపారు.. ఆయన తన కార్యం కొనసాగించారు. అనుకున్నట్లే క్రీ.శ.2014 నవంబరు 26వ, తేదీన నూతన సంఘ నిర్మాణం ప్రతిష్ఠించబడింది. దీన్నెవరు కాదనగలరని ప్రశ్నిస్తున్నారు!

మా సంఘం ఉత్తరాంధ్రలోనే పూర్తిగావించబడి ప్రారంభించిన సంఘం. ఓ పెద్ద నిర్మాణం అయినా సరే ప్రారంభానికి ముందు బయట అద్దాలు, తదితర చిన్న చిన్న పనులు తప్ప.. చర్చి బిల్డింగ్ లోపలంతా ఆనాడే నిర్మించబడింది. ఆ తర్వాతే అంచెలంచెలుగా బయట అద్దాల అలంకరణ, తదితర అలంకరణలు సాగాయి. నేడీ సంఘం ఇలా ఉందంటే కారణం.. మా సంఘ సెక్రటరీ.. సంఘ ప్రేమికులూ అయిన మా సొలొమోన్ రాజు అయ్యగారేనన్నది మరికొందరి విశ్వాసుల సాక్ష్యం. అందుకు రుజువుగా ఈనాడు గొడవలకు కారణమైన కొందరు ప్రారంభోత్సవం నాడు సొలొమోన్ రాజు గార్ని పొగడినవారేననీ వారంటున్నారు.

ఎంతో పేరున్న మా సంఘంలో సెక్రటరీపై వారికిగల కోపంతో ఆదివారంనాడు గోల చేయడమే గాక విజిల్స్ వేయడాలు చూస్తుంటే మాకెంతో బాధేస్తుందని విచారం వ్యక్తం చేస్తున్నారు విశ్వాసులు. ఆదివారం నాడు మన:శాంతి కోసం వస్తే ఉన్న శాంతీ పోయేట్లుందని వేదన చెందుతున్నారు. సంఘాల్లో జరిగిన అల్లరితోబాటు విజిల్స్ వేసే సందర్భాలకి సంబంధించిన సిసి ఫుటేజ్ కోసం సంఘ సెక్రటరీ రెవ.ఎం.పి.సొలొమోన్ రాజును 'క్రైస్తవనాడు' సంప్రదించగా ఆయన – అవన్నీ గతించిన సంఘతులు. వారూ సంఘంలో అనేక సేవలందించినవారే. ఈరోజు ఇలా జరిగినా రేపందరం కలిసేవారమే. ఆమాత్రం దానికి సంఘ బిడ్డలను గురించి సమాజానికి తెలియడం నాకు పెద్దగా ఇష్టం ఉండదు. కాబట్టి ఆ వీడియో ఫుటేజ్‌లు నేనివ్వలేనన్నారు. దీనిపై వ్యతిరేక వర్గం వారెలా స్పందిస్తారో చూడాల్సిందే!

### సంఘ పెద్దలు రమ్మంటేనే వచ్చా!
### - ఎం.రవికుమార్

సంఘ నిర్మాణంలో అన్నీ దగ్గరుండి చూసుకోవడం వల్ల, ఎలక్ట్రికల్, సౌండ్ సిస్టం, లిఫ్ట్ నిర్మాణం వరకు నాకున్న అనుభవాన్ని సంఘంలో వాడుకోవాలనుకున్నారు ఆనాడున్న పెద్దలు. నేను వేరేచోట పనిచేసుకుంటున్న సమయాన ఆ చోటికి సంఘం డీకన్ బోర్డు పెద్దలు కొందరు వచ్చారు.



నాయనా రవి కుమార్! నీవు సంఘ నిర్మాణాన్ని దగ్గరుండి చూసినవాడవు.. సంఘ ఎలక్ట్రికల్, సౌండ్ సిస్టం ఎంతో ఖరీదుతో కూడుకున్న వ్యవహారం. అవి అనుభవంలేని వారికి అప్పగిస్తే ఏమాత్రం తేడా వచ్చినా లక్షల్లో నష్టం వస్తుంది. సమయమూ వృథా అవుతుంది. అన్నీ తెలిసిన నీవు ఇలా వేరే చోట పనిచేసుకుంటే ఎలా? సంఘం దేవునిది. దానికి సేవలందించు. దేవుని పనిగా భావించి అవి నిర్వర్తించు అని ఆనాడు పెద్దలు నన్ను కోరితే నేనిక్కడికి వచ్చానేగాని గతిలేక కాదు. మా తండ్రి సెక్రటరీగా ఉన్నత పదవిలో ఉన్న సంఘంలో నేనిలా పనిచేస్తే నామోషిఏమోనన్న భావనా నన్ను తొలిచేసేది. దాన్నే ఆయనతో పంచుకున్నాను. దానికి ఆయన – నాయనా నీ యిష్టం. అది సంఘానికి ఎంతో ముఖ్యమైనదేనని నాకు తెలుసు అన్నారు. నేనాపని చేయడానికి ఓ కారణం మా నాన్న గారైన సొలొమోన్ రాజు గారికి సంఘం యెడల ఉన్న ప్రేమ, భారాన్ని చూసే! ఇది నామీద అవాకులు చవాకులు పలికే వారందరూ ఎరగాలని రవికుమార్ చెప్పుకొచ్చారు. సంఘం ఆయన్ని అపాయింట్ చేసుకుందా లేక సొలొమోన్ రాజు ఏకపక్షంగా తన కుమారున్ని అపాయింట్ చేసుకున్నారా అన్నది ఇక తేల్చాల్సింది వ్యతిరేక వర్గంవారే! ఇవన్నీవిన్న విశ్వాసులు సంఘంలో ఎవరికైనా ఉద్యోగం ఇవ్వాలంటే సంఘపెద్దల అనుమతి తప్పనిసరి అని వ్యతిరేక వర్గం వారు ఎరగక పోవడం విడ్డూరం. రవికుమార్‌పై అనవసర అభియోగాలను మోపడం తగదంటున్నారు. దీనిపై వ్యతిరేక వర్గం వారి స్పందనెలా ఉండనుందో వేచిచూడాల్సిందే!

ఏదేమైనా, ఎలా ఉన్నా సంఘాల్లో గొడవలు బయటివారికి మంచి సంకేతాల్ని ఇవ్వవన్నది అందరికీ తెలిసిందే! తద్వారా చెడ్డపేరు యేసుకే! కాబట్టి అందరూ ఏకమనస్కులై ప్రార్థనలు జరుపుకునేట్లు మనందరం ప్రార్థించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. ప్రార్థిద్దాం అంటున్నారు ఈ విషయాల్ని విన్న ఇతర డినామినేషన్ల క్రైస్తవనాయకులు, విశ్వాసులు.

**(ఈ విషయాలపై ఎవరెలా స్పందించి మాకు తెలిపినా తదుపరి పేపర్లలో వాటిని ప్రచురించగలం)**



**దేవునికి స్తోత్రం. క్రైస్తవులకు సుపరిచితమైన పత్రిక అందరికీ అందుబాటులో ఉంటూ అన్ని విషయాలను ప్రాంతం, వర్గం డినామినేషన్, పెద్ద, చిన్న సంఘాలు అనే భేదాభిప్రాయం లేకుండ పరిశీలిస్తూ, పరీక్షిస్తు, ప్రోత్సహిస్తున్న బ్రదర్ వైకెయార్ మరియు వారి పత్రికా కుటుంబ సభ్యులకు, 11 వసంతాలు పూర్తి చేసుకొని 12 సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా 'క్రైస్తవనాడు' పత్రికకు దేవుని దీవెనలు మెండుగా కలుగునుగాక.**

**– పాస్టర్ ఎస్.వి.పి.డి.ప్రభాకర్ మరియు కుటుంబం ఆనందపురం**
**ఫెలోషిప్ ప్రెసిడెంట్**, భీమిలి, విశాఖ జిల్లా.

# బతుకు భయంలో బోధకులు? వారి చుట్టూ బౌన్సర్లు (బాడీగార్డులు)?!

తెలుగు రాష్ట్రాల్లో టివిల ద్వారానో.. రుమాళ్లు, నూనెలు తదితర వస్తువులు అమ్ముకోవడం ద్వారానో లేక సంఘాలు కట్టాలి, తమకోసం తమ కుటుంబాలకోసం సామ్రాజ్యాలు (?) నిర్మించాలన్న భ్రష్టకోరికతోనో.. విశ్వాసుల్ని బురిడీ కొట్టించి.. కొటిస్తూ పబ్బం గడుపుకొంటున్న బోధకులెందరో బతుకు భయంతో కొట్టుమిట్టాడుతున్నారన్న చర్చలు ఊపందుకొంటున్నాయి. అందుకు తగ్గట్లే ఆ యా బోధకులు తామెక్కడ ఉంటున్నారో.. తమ భార్యాబిడ్డలు ఎక్కడుంటున్నారో కూడా ఎవరికీ తెలియకుండేట్లు బహు జాగ్రత్తలు తీసుకొంటున్నారని వింటున్నాం. వారి గురించి ఆ యా బోధకుల సంఘ విశ్వాసులకే తెలీదు. కొన్ని చోట్ల ఆ సంఘపెద్దలకు సహితం ఆ సంగతులు తెలియదు.

బోధకులు రహస్యంగా అనగా తమ నివాసం, తదితర విషయాలు మరుగుచేయాల్సిన అవసరమెందుకు? ఇది అనేకుల ప్రశ్న! యేసు, ఆయన శిష్యులు నాడు అందరిలోను తిరిగారు. అందరియెడల తమ ప్రేమను చాటారు. తమ క్రియల్ని అందరి ఎదుట చేసారు. అందుకే తనను బంధించడానికొచ్చిన సైనికులతో – నేను మీ మధ్యనే ఉన్నాను కదా అని యేసు అన్నట్లు పరిశుద్ధ గ్రంథము సాక్ష్యమిస్తుంది. మరి నేడు అనేకమంది బోధకులు ప్రజలతో ఎందుకు మమేకమవలేకున్నారు? విశ్వాసుల్ని.. అక్కరగలవారిని దర్శించట్లేదు ఎందుకు? అందుక్కారణం – వారికున్న డబ్బే అంటున్నారెందరో! డబ్బు భయం పట్టుకుంది వారికి. ఎవరేమి చేస్తారో, ఎవరేమి అడుగుతారో, ఇవ్వకుంటే ఏమౌతుందో అన్న బెంగ ఆ యా బోధకుల బతుకుల్లో సుస్పష్టంగా చూడగలం అన్నది వారిని దగ్గరగా గమనించే వారి చర్చల్లో సారాంశం.

బోధకుల చుట్టూ బౌన్సర్లు (బాడీగార్డులు) కనబడుట వింత! కడుశోచనీయం!! వారినోటంట మనల్ని కాచేవాడు దేవుడు. ఆయన కునకడు నిద్రపోడన్న బోధ నిరంతరం ప్రవాహంలా వెల్లువెత్తుతుంటుంది. "విశ్వాసుల్నేమో దేవుడు రక్షిస్తాడా! వీళ్లనేమో బౌన్సర్లు రక్షిస్తారా!!" అన్న ఆలోచన ఆ యా బోధకులకుగాని, వారినే గుడ్డిగా అనుసరించే లేక అభిమానించే విశ్వాసులకు కలుగకుండుట దౌర్భాగ్యం కాదంటారా? పోనీ ఆ యా సంఘాల్లోనున్న విశ్వాసులేమైనా అక్షరజ్ఞానం లేనోళ్లా? అంటే కాదనే చెప్పగలం. అందు ఎందరో ఉన్నత చదువరులు, ఉన్నతోద్యోగులు, వాపారస్తులు, సమాజంలో పలుకుబడి కలిగినవారూ కనబడుతుంటారు. కనీసం వారైనా తమ బోధకులు చేస్తున్నది దేవుని చిత్తానుసారమా కాదాయని ఆలోచించి పరీక్షించాల్సిన అవసరం లేదంటారా? ప్రతిదాన్ని, ప్రతీవారిని, తుదకు తమ్మును తామే నిరంతరం పరీక్షించుకుని దేవునికిష్టులుగా బతకమనే పరిశుద్ధగ్రంథం ఘోషిస్తోందన్నది వారికి కనబడదా? ఇది వాక్యంలో పట్టున్నవారి ప్రశ్న! హితవు కూడాను!! అటువంటి హితోక్తులు వినుట శ్రేయస్కరం. అలా పరీక్షించుకొంటూ తమ్మునుతాము నిరంతరం దేవునికి అప్పగించుకొంటూ బతికే బోధకులున్న సంఘాల్లోనున్న విశ్వాసులు ధన్యులు. వారు ఎవర్నీ మోసం చేయరు.. వారినెవరూ మోసగించలేరు. అలాంటి 'వారందరూ' సేవకు సహకరిస్తూనే ఉంటారు. అందు తన మన భేదం చూడరు. సేవ దేవునిది అన్న నిజాన్నెరిగిన వారై అందరికీ సహకరిస్తూ యేసుకు శిష్యుల్లా లోకాన ఓ వెలుగు వెలుగుతారు. ప్రియ సంఘమా (అంటే మనమే.. బిల్డింగులు కావు) ఇప్పటివరకు వేరేవిధంగా ఉన్నారేమో! ఓసారి చూసుకోండి.. బతికున్న ప్రతిదినం మనల్ని మనం వాక్యానుసారం సరిచేసుకొంటూ సాగి'పోదాం'! సమాజానికి యేసు, నాడున్న ఆయన శిష్యుల్లా బోదిద్దాం.. సహకరిద్దాం. అలాంటి వారెవరికీ బౌన్సర్లు ( బాడీగార్డులు) రక్షణగా ఉండాల్సిన అవసరం లేదు.. రాదు. దేవుడే రక్షకుడు.. శిక్షకుడు అని ఎరుగుటే విజ్ఞుల లక్షణం. దేవునిలో అలా ఉన్న వారందర్నీ సాటి సమాజం ప్రేమిస్తుందేగాని హాని చేయదు. అలాంటి దేశంలోనే, దినాల్లోనే మనమున్నాం. దేవుడు తద్వారా ప్రజలు, ప్రభుత్వాలు ప్రేమించి కాచి కాపాడే స్థితికి బోధకులు ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బోధకుల జీవనం ఆ విధాన సాగితే విశ్వాసుల జీవనమూ అదేవిధానాన్ని లోకానికి కనబరుస్తుంది.

క్రైస్తవ బోధకులు, నాయకులు, విశ్వాసులు ఇలా ఎవరైతేనేం అందరం దేవుని రక్షణతో మున్ముందుకు సాగుతూ మన తర్వాతి తరాలకొక మాదిరి ఉంచిపోదాం.. బౌన్సర్ల సంస్కృతి మనకు అనుసరణీయం కాదు. అటువంటి మాదిరి క్రైస్తవ సమాజానికి అలవర్చుట తగదన్నవారెందరో. వారి మాటల్లోగల నిజాయితీని అందరూ గుర్తించాలి. ఇప్పటికిది సశేషం – **ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు.**

1-15 సెప్టెంబర్ 2017
క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక


# అపవిత్రత



డా.జాయ్ చెరియన్
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైద్రాబాద్)

నీవు నీ హృదయములో నుండి తొలగించుకొనవలసిన మరియొక పాపము **'అపవిత్రత'.** మనము ఆరాధించే దేవుడు పవిత్రుడు, నిర్దోషి, నిష్కల్మషుడు, పాపులలో చేరక ప్రత్యేకముగా ఉన్నావాడు కాబట్టి ఆయన పిల్లలమైన మనము ఆయనను పోలి పవిత్రముగా జీవించాలి. అపవిత్రుడు దేవుని రాజ్యమును స్వతంత్రించుకోలేడని అపొ.పౌలు తన పత్రికలలో వ్రాస్తున్నాడు.

**'వ్యభిచారియైనను, అపవిత్రుడైనను, విగ్రహారాధికుడైయున్న లోభియైనను క్రీస్తు యొక్కయు దేవుని యొక్కయు రాజ్యమునకు హక్కుదారుడు కాడను సంగతి మీకు నిశ్చయముగా తెలియును.'** (ఎఫెసీ 5:5)

కాబట్టి మన హృదయములో నుండి సమస్తమైన అపవిత్రతను తొలగించుకొని ప్రియులైన పిల్లలవలె దేవుని పోలి నడుచుకోవాలి. యేసు రక్తము సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులుగా చేస్తుంది.

**'మన పాపములను మనము ఒప్పుకొనినయెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును.'**

(1యోహాను 1:9)

మన గృహములోనైనా, మనము వేసికొనే బట్టలమీదైనా మురికి పడితే అది తొలగించుకొనే వరకు మనకు నెమ్మది ఉండదు. దానిని పోగొట్టుకోవడానికి ఎన్నో ప్రయత్నములు చేస్తాము. ఆలాగుననే నీ హృదయము ఎప్పుడూ పవిత్రముగా ఉండాలనే తపన నీకుండాలి. దేవుడు విశ్వాసిని గొఱ్ఱెలతో పోల్చాడు. ఎందుకంటే గొఱ్ఱెకు ఏదైనా మురికి అంటితే ఎన్ని ప్రయత్నములు చేసైనా దానిని వదిలించుకుంటుంది. కొందరు కడిగిందే కడుగుతు శుభ్రపరిచిందే శుభ్రపరుస్తు బాహ్యమైన పవిత్రత కొరకు ప్రయాసపడుతుంటారు. పరిశుద్ధాత్మకు ఆలయమైన నీ హృదయమును పవిత్రముగా కాపాడుకోవడానికి ఇంకెంత ప్రయాసపడాలి. ప్రతి ఉదయముననే యేసురక్త ప్రోక్షణ క్రిందకు రావాలి. ఈ పాప ప్రపంచములో ఇహలోక మాలిన్యము నిన్నంటకుండ పవిత్రునిగా కాపాడుమని ప్రార్థించాలి.

**'అగ్నిలోనుండి లాగినట్టు కొందరిని రక్షించుడి, శరీరసంబంధమైనవారి అపవిత్ర ప్రవర్తనకు ఏ మాత్రము నొప్పుకొనక దానిని అసహ్యించుకొనుచు భయముతో కొందరిని కరుణించుడి.'** (యూదా 1:23)

మానవుని శరీరమునకు ఆత్మకు మధ్య ఎప్పుడూ పోరాటమే ఉంటుంది. పరిశుద్ధాత్మచేత నింపబడినప్పుడు శరీరేచ్ఛలను జయించి ఆత్మానుసారముగా నడుచుకుంటారు. దైవకార్యములకు ప్రాముఖ్యత ఇస్తారు.

**'ఆత్మానుసారముగా నడుచుకొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు. శరీరము ఆత్మకును ఆత్మ శరీరమునకును విరోధముగా అపేక్షించును. ఇవి యొకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి గనుక మీరేవిచేయ నిచ్ఛయింతురో వాటిని చేయకుందురు.'**

(గలతీ 5:16,17)

ఉదయమే లేచి ప్రార్థించాలి, వాక్య ము చదవాలి, దైవ కార్యములు ఆసక్తితో చేయాలనే ఆశ నీకుంటుంది గాని శరీరము దానికి ఒప్పుకోదు. శరీరమును జయించాలంటే ఉపవాస ప్రార్థన చేయాలి. కొందరు క్రొత్త నిబంధనలో ఉపవాసముండే అవసరము లేదని అంటారు గాని యేసు ప్రభువే ఉపవాసముండి ప్రార్థించాడు. నీ శరీరము పాపపు ఇచ్ఛలకు ప్రేరేపిస్తుంది గాని ఆత్మనియమము ద్వారా పాపపు ఇచ్ఛలను అణచివేస్తు ముందుకు సాగాలి. శరీర కార్యములు నీలో ఉంటే దేవుని రాజ్యమును స్వతంత్రించుకోలేవు. అందుకే ప్రార్థన చేస్తే - **'సమాధానకర్తయగు దేవుడు సాతానును మీ కాళ్లక్రింద శీఘ్రముగా చితుక త్రొక్కించును.'** (రోమా 16:20)

అపవిత్రమైన తలంపులు పాపపు ఇచ్ఛలు నీలో ప్రవేశించినప్పుడే వాటిని అణచివేయాలి. మీ ఇంటికి దొంగ వస్తున్నాడంటే అతనిని ఆహ్వానించి టీ ఇచ్చి సోఫాలో కూర్చోబెడతావా? రాకుండ ఉండటానికి ఎంతో భద్రముగా తలుపుకు తాళము వేసి ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటాము. వానిని తరిమి వేస్తాము. దొంగ దొంగతనము నాశ నము కీడు చేయ డానికే వస్తాడు. ఆలాగుననే సాతా నుడు నీ హృదయ ములో ప్రవేశిస్తే దేవుడు నీకనుగ్రహించిన ప్రతి ఆశీర్వా దమును ఎత్తికొని పోతాడు. నిన్ను నష్టములోకి కీడులోకి నెట్టివేస్తాడు. కావున అపవిత్రమైన ఆలోచనలు చెరపెట్టి బంధించాలి. నీ తలంపులే క్రియారూపము దాల్చి నీ స్వభావము మారిపోతుంది. కాబట్టి ఎల్లప్పుడు పవిత్రమైన తలంపులతో నీ హృదయమును నింపుకోవాలి. అపవిత్రమైన మాటలు, అపవిత్రమైన క్రియలు, అపవిత్రమైన చూపులు మానుకోవాలి. నీ ఆత్మను దేహమును నశింపజేసి కీడు కలుగచేసే ప్రతి అపవిత్రమైన దానిని నీలో నుండి తొలగించుకోవాలి. నీ హృదయము నిండా దేవుని వాక్యము నింపుకుంటే పాపము జోలికి వెళ్లవు. ఆయన వాక్యము నిన్ను నిత్యము పరిశుద్ధమైన పవిత్రమైన మార్గములో నడిపిస్తుంది.

కొందరు యౌవనస్థులు అశ్లీల చిత్రములకు, అశ్లీల సాహిత్యమునకు బానిసలవుతారు. అది నీ కన్నుల గుండా ప్రవేశించి నీ హృదయమును అపవిత్రపరుస్తుంది. దాని ద్వారా నీ భవిష్యత్తు పాడవుతుంది. అందుకే అపొ.పౌలు భక్తుడు జారత్వమునకు దూరముగా పారిపోవుడని హెచ్చరిస్తున్నాడు.

**'జారత్వమునకు దూరముగా పారిపోవుడి. మనుష్యుడు చేయు ప్రతి పాపమును దేహమునకు వెలుపల ఉన్నది గాని జారత్వము చేయువాడు తన సొంత శరీరమునకు హానికరముగా పాపము చేసియున్నాడు. మీ దేహము దేవునివలన మీకు అనుగ్రహింపబడి, మీలోనున్న పరిశుద్ధాత్మకు ఆలయమైయున్నదని మీరెరుగరా? మీరు మీ సొత్తు కారు, విలువపెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి.'** (1 కొరింథీ 6:18-20)

మనము యేసు రక్తముతో కొనబడినవారము. మన విలువ ఎరిగి పాపము చేయడానికి భయపడాలి. క్షయమైన వెండి బంగారముల చేత మనము విమోచింపబడలేదు గాని పవిత్రుడైన యేసు రక్తము చేత విమోచింపబడ్డాము. అందుకే ఎల్లప్పుడు పవిత్రముగా జీవించాలి.

**'పితృపారంపర్యమైన మీ వ్యర్థప్రవర్తనను విడిచి పెట్టునట్లుగా వెండి బంగారముల వంటి క్షయ వస్తువుల చేత మీరు విమోచింపబడలేదుగాని అమూల్యమైన రక్తముచేత అనగా నిర్దోషమును నిష్కలంకమునగు గొఱ్ఱెపిల్ల వంటి క్రీస్తు రక్తముచేత, విమోచింప బడితిరని మీరెరుగుదురు గదా.'** (1 పేతురు 1:18,19)

**'నేను పరిశుద్ధుడనై యున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడని వ్రాయబడియున్నది. కాగా మీరు విధేయులగు పిల్లలై, మీ పూర్వపు అజ్ఞానదశలో మీకుండిన ఆశల ననుసరించి ప్రవర్తింపక మిమ్మును పిలిచినవాడు పరిశుద్ధుడైయున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులైయుండుడి.'**

(1 పేతురు 1:14-16)

మన దేవుడు పరిశుద్ధుడు. పరిశుద్ధుడు, పరిశుద్ధుడు అని నిత్యము కోటానుకోట్ల దూతలు ఆయనను స్తుతిస్తున్నారు. కావున ఆయన పవిత్రమైన రక్తము చేత విమోచింపబడిన మనము పరిశుద్ధముగా జీవించాలి. అపవిత్రమైన కార్యములు చేయకుండా దేహముతో దేవుని మహిమపరచాలి.

**'మీరు దేవుని ఆలయమై యున్నారనియు, దేవుని ఆత్మ మీలో నివసించుచున్నాడనియు మీరెరుగరా? ఎవడైనను దేవుని ఆలయమును పాడుచేసిన యెడల దేవుడు వానిని పాడుచేయును. దేవుని ఆలయము పరిశుద్ధమైయున్నది; మీరు ఆ ఆలయమై యున్నారు.'** (1 కొరింథీ 3:16,17)

నీవు దేహమనే దేవుని ఆలయమును ఎప్పుడూ పవిత్రముగా కాపాడుకోవాలి. ఎవరైనా దేహమనే ఆలయమును పాడుచేస్తే అట్టివారిని దేవుడు పాడుచేస్తాడు. అంటువ్యాధులు సోకితే అట్టివారిని, ఇతరులకు ఆ వ్యాధులు అంటుకోకుండా క్వారంటైన్ హాస్పిటల్‌లో వేస్తారు. అలాగే పాపమనే అంటువ్యాధి నీకు సోకకుండ, నీలో ప్రవేశించకుండ అట్టివాటికి దూరముగా పారిపోవాలి.

**'మీరు పరిశుద్ధులగుటయే, అనగా మీరు జారత్వమునకు దూరముగా ఉండుటయే దేవుని చిత్తము. మీలో ప్రతివాడును, దేవుని ఎరుగని అన్యజనులవలె కామాభిలాషయందు కాక, పరిశుద్ధతయందును తన తన ఘటమును ఎట్లు కాపాడుకొనవలెనో అది యెరిగి యుండుటయే దేవుని చిత్తము.'** (1థెస్సలో. 4:3-5)

నీవు జారత్వమునకు దూరముగా ఉండటమే దేవుని చిత్తము. మంటి ఘటములైన మనలో దేవుడు తన మహిమైశ్వర్యమును నింపాలంటే ఏ విధమైన అపవిత్రత నీకు సోకకుండ నీ ప్రవర్తనను జాగ్రత్తగా కాపాడుకోవాలి. పరిశుద్ధమైన హృదయములోనే పరిశుద్ధాత్ముడు నివాసము చేస్తాడు.

కొందరు స్త్రీలు భర్తలను పాపము చేయడానికి ప్రేరేపిస్తారు. లంచము తీసుకురమ్మని అంటారు. లంచగొండితనము కూడ అపవిత్రతే. లంచగొండితనము నిన్ను అభివృద్ధిలోకి తీసుకురాదు.

**'మోసము చేసి తెచ్చుకున్న ఆహారము మనుష్యులకు బహు ఇంపుగా ఉండును. పిమ్మట వాని నోరు మంటితో నింపబడును.'** (సామెతలు 20:17)

ఇతరులను మోసగించి సంపాదించిన డబ్బు నీ ఇంట్లో ప్రవేశిస్తే అది నీకు శాపగ్రస్తమయిపోతుంది జాగ్రత్త! అపవిత్రత అంటే కేవలము జారత్వమనే కాదు. త్రాగడము, మితిమీరి తినడము, తిరుగుబోతుతనము, సోమరితనము, వదరుబోతుతనము, అతి నిద్ర ఇవన్ని కూడ నీ దేహమును చెరిపే అపవిత్రమైన కార్యములే. నీ దేహమును చెరిపేది ఏదైనా నీలో నుండి తొలగించుకోవాలి. ఈ రోజుల్లో యౌవనబిడ్డలు వైన్ షాపుల ముందు బారులు తీరి నిలబడుతున్నారు. త్రాగుడుకు మత్తుపదార్థములకు బానిసలైపోతున్నారు. అట్టి కుటుంబములలో ఏమి నెమ్మది ఉంటుంది? కొందరు మితిమీరి తిని వ్యాధిగ్రస్తులవుతున్నారు. తిండిమీద నియంత్రణ ఉండాలి. అనేకమంది డయాబెటిస్‌తో బాధపడుతున్నారు. వైద్యులేమంటున్నారంటే ఆహారపు అలవాట్లు మార్చుకొని చాలా మితముగా తినమంటున్నారు.

**'త్రాగుబోతులును తిండిపోతులును దరిద్రులగుదురు. నిద్రమత్తు చింపిగుడ్డలు ధరించుటకు కారణమగును.'** (సామెతలు 23:21)

ఇన్ని రోజులు తిని త్రాగి నీ యిష్టానుసారముగా జీవించావేమో గాని ఇప్పుడు నిన్ను నీవు సరిచేసుకోవాలి. ప్రొద్దుతిరుగుడు పువ్వు సూర్యుని తట్టు తిరిగినట్లు నీవు నీతి సూర్యుడైన యేసుక్రీస్తు తట్టు తిరగాలి.

**'క్రీస్తు శరీరమందు శ్రమపడెను గనుక మీరును అట్టి మనస్సును ఆయుధముగా ధరించుకొనుడి. శరీర విషయములో శ్రమపడినవాడు శరీరమందు జీవించు మిగిలిన కాలము ఇకమీదట మనుజాశలను అనుసరించు కొనక, దేవుని ఇష్టానుసారముగానే నడుచు కొనునట్లు పాపముతో జోలి యిక నేమియులేక యుండును. మనము పోకిరిచేష్టలు, దురాశలు, మద్యపానము, అల్లరితో కూడిన ఆటపాటలు, త్రాగుబోతుల విందులు, చేయదగని విగ్రహపూజలు మొదలైనవాటియందు నడుచుకొనుచు, అన్యజనుల ఇష్టము నెరవేర్చుచుం డుటకు గతించినకాలమే చాలును.'** (1 పేతురు 4:1-3)

ఇంత వరకు నీవు చేసిన అపవిత్రమైన హేయకార్యములను విడిచిపెట్టాలి. యేసురక్తము ద్వారా కడుగబడి క్రొత్త జీవితము జీవించు. నీవు పశ్చాత్తాప హృదయముతో ప్రార్థిస్తే పరిశుద్ధాత్మ దేవుడు నీవు పరిశుద్ధముగా జీవించడానికి సహాయం చేస్తాడు.

**'మీ అపవిత్రత యావత్తు పోవునట్లు నేను మీ మీద శుద్ధజలము చల్లుదును, మీ విగ్రహముల వలన మీకు కలిగిన అపవిత్రత అంతయు తీసివేసెదను. నూతన హృదయము మీకిచ్చెదను, నూతన స్వభావము మీకు కలుగజేసెదను, రాతిగుండె మీలోనుండి తీసివేసి మంసపు గుండెను మీకిచ్చెదను. నా ఆత్మను మీయందుంచి, నా కట్టడల ననుసరించువారినిగాను నా విధులను గైకొనువారినిగాను మిమ్మును చేసెదను.'**

(యెహెజ్కేలు 36:25-27)

**ప్రార్థన :** ప్రభువా, అపవిత్రులు దేవుని రాజ్యమును స్వతంత్రించుకోలేరని, దేహమును పాడుచేసేవారిని నీవు పాడుచేస్తావని నీ వాక్యము నుండి నేర్చుకున్నాము. కాబట్టి సమస్తమైన దుర్నీతి నుండి అపవిత్రమైన కార్యముల నుండి మాకు విడుదల దయచేయి. పవిత్రముగా పరిశుద్ధముగా జీవిస్తు నీ కట్టడలు అనుసరించి నడవడానికి సహాయము చేయుమని యేసు నామములో అడుగుతున్నాము తండ్రీ. ఆమెన్!


Raj 'n' Raj's Charitable Trust
Regd. No. : 297/2016
రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ రి.నెం.: 297/2016



మాకున్నంతలోనే అవసరాల్లో ఉన్న ఎందరికో సహకరించుట మొదట్నుంచి మాకు అలవాటు. ప్రభువైన యేసు కృపవల్ల దేవుని దయతో క్రీ.శ.2006లో 'క్రైస్తవనాడు' పేపరు ప్రారంభమైంది. అప్పట్నుంచి దేవుని దయ మనుష్యుల దయతో 'క్రైస్తవనాడు' వర్థిల్లుతూనే ఉంది. అలా వర్థిల్లినకొలదీ సేవా కార్యక్రమాలు పెంచుకొంటూ వచ్చాం. ఇకపై ఆ యా కార్యక్రమాలు మరింత విస్తరించేందుకు శ్రీమతి మంగమ్మ ఫౌండర్‌గా ప్రారంభమైనదే "రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్" అని సవినయంగా అందరికీ తెలియజేస్తున్నాం. ఈ ట్రస్ట్‌కు ఎవరు ఎటువంటి సహకారమందించినా ఆ యా సహకారాలు అవి అందాల్సినవారికి నేరుగా.. సక్రమంగా.. అందేట్లు చేయడమే మాకోలక్ష్యం. అందుకు మా ప్రయత్నం మేం చేస్తాం. మీ కుటుంబ ప్రార్థనా సహకారాలు ఆ పనిలో మాకెంతో తోడ్పడగలవు. మేం ఏ కార్యక్రమం జరిపినా అది దేవునికి మహిమ తెచ్చేట్లు, సహకారం పొందేవారు సంతోషించేట్లు, ట్రస్ట్‌కు సహకరించేవారు మెచ్చేట్లు, తద్వారా అందరూ దైవాశీర్వాదాలు పొందేట్లుండాలన్నది మా ఆశ. అందుకే మీ ప్రార్థనలు కోరుతున్నాం. వీలునుబట్టి మరిన్ని విషయాలను మీతో పంచుకొంటూనే ఉంటాం. యేసు కృపలో మనందరి తండ్రియైన దేవుడే సాక్షిగా.. ప్రభుసేవలో.. ప్రజాసేవలో..

మీరు అభిమానించే మరియు మీకోసం కుటుంబ ప్రార్థనలో ప్రతిదినం గుర్తుచేసుకొనే.. - బ్రదర్ వైకెయార్ & ఫ్యామిలీ, తెలుగు రాష్ట్రాలు.

Website : rajnrajscharitabletrust.weebly.com
Email : rajnrajscharitabletrust@gmail.com






## యేసు కు సాదృశ్యం ఇదా?!



సిలువ రూపాన చెక్క, ముళ్ల కిరీటంలా చక్రం, దానికో చున్నీలా కన్పడే వస్త్రం అందంగా కన్పడొచ్చు. కన్పడినంత మాత్రాన అవి క్రీస్తుకు సాదృశ్యం కాదు. సారూప్యాలు అసలేకావు. యేసుని స్ఫురణకు తెచ్చే మానవరూపం ఆ సిలువనే చెక్కపై లేకుంటే దానికి విలువేంటన్నది పరిశుద్ధ గ్రంథం పట్టున్నవారి మాట. అలా చూపుతూ బోధించు వారికి అది తెలిసేదెన్నడో?



## రెవ.జార్జి చీడి వాక్యోపదేశంతో

# సేవకుల సదస్సు!



రెవ.జార్జి చీడి



రెవ.జార్జిబాబు



**ఆరిలోవ, విశాఖ :** స్థానిక కాపరి రెవ.విజయకుమార్ సంఘంలో సేవకుల సదస్సు జరిగింది. ఫెలోషిప్ అధ్యక్షులు రెవ.వై.జార్జిబాబు కార్యక్రమాన్ని ఆద్యంతం ఓ క్రమంలో జరిపారు. విశాఖలోనున్న ఐపిసి సంఘాధ్యక్షులేగాక వాల్తేర్ సెమెట్రీ బోర్డు అధ్యక్షులూ అయిన రెవ.జార్జి చీడి వాక్యోపదేశం చేసారు. తమకు వచ్చిందాంట్లో, ఉన్నదాంట్లో 'ఇవ్వడం' నేర్చుకుంటే.. అలవర్చుకుంటే ఆశీర్వదించబడ్డానికి ఆటంకాలే ఉండవన్నారు రెవ. జార్జి చీడి. తమ చిన్నప్పట్నుంచీ తల్లి తమకదే నేర్పేవారని తన తల్లి ప్రేమను, మరోసారి గుర్తుచేసుకొంటూ హాజరైన సేవకులకు తెలిపారు.

చిన్ననాటి నుంచీ తానెన్ని కష్టాలను ఎదుర్కొన్నారో.. వాటిని అధిగమించి నేడీస్థితికి వచ్చేందుకు ప్రభువు తమయెడల చూపిన కృపను గుర్తుచేసారు. సేవకులు అందరూ దేవుడు తమకిస్తున్నదాంట్లో ఇతరులకు సహకరిస్తే దైవాశీర్వాదాలు పొందుతారని భరోసానిచ్చారు. సేవలో వచ్చిందంతా తమది కాదని, ప్రభువు కార్యాలకు వినియోగించాల్సి ఉంటుందని గుర్తుంచుకోండన్నారు. ఇవ్వండి.. ఇవ్వబడుతుంది లేకుంటే ఏ విధంగా దేవుని తీర్పులోకి వస్తారోనన్నది యెహెజ్కేలు 34వ అధ్యాయంలోగల వచనాల్ని చదివి బోధిస్తూ.. హెచ్చరించారు రెవ.జార్జిచీడి. ఫెలోషిప్ అధ్యక్షులు రెవ.జార్జిరాజు మాట్లాడుతూ అందరికీ కృతజ్ఞతలు చెప్పారు. ఈ ఫెలోషిప్ అన్నిటికంటే ముందుదని, కొన్ని కారణాలవల్ల ఆ మధ్యకాలం కాస్త మందగించిందన్నారు. తిరిగి దాన్ని ఈ విధాన పునరుజ్జీవింపజేసుకోవడం తమకెంతో సంతోషాన్నిచ్చిందన్నారు. తదనంతరం ఫెలోషిప్ వారికి భోజనాలు ఏర్పాటు చేసారు.

## జీసస్ గాస్పల్ చర్చ్ మినిస్ట్రీస్

# 12వ, వార్షికోత్సవం!




రెవ.జి.సాల్మన్ రాజు

**పెదజాలరిపేట, విశాఖ :** జీసస్ గాస్పల్ చర్చ్ వ్యవస్థాపకులు రెవ.జి.సాల్మన్ రాజు తమ సంస్థ 12వ, వార్షికోత్సవాన్ని ఆగస్టు 15వ తేదీన జరిపారు. స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ముఖ్య అతిథులుగా ఆహ్వానించబడ్డారు. గ్రీటింగ్స్ అందించేందుకు బ్రదర్ ఎన్.డేవిడ్ రాజు, వాక్యసందేశానికి రెవ.టి.రాజ్ కుమార్ (విశాఖ)లు ఆహ్వానించబడ్డారు. అనివార్యకార్యములవలన వాక్య సందేశాన్నిచ్చేందుకు ఆహ్వానించబడ్డ రెవ.టి.రాజ్‌కుమార్ రాలేకపోయారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం సాయంత్రం 5గం॥ నుంచి ప్రారంభించబడింది. రెవ.జి.సాల్మన్‌రాజ్ వాక్యమందిస్తూ కార్యక్రమాన్ని ఆద్యంతం ఓ క్రమంలో నడిపించారు.








Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.